
Volume V - Issue VI
June 2022

UESI
తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## నిరాడంబరంగా జీవించు

# సింప్లిసిటీ



వ్యక్తిగతంగా కారు, ఇల్లులేక రిక్షాలో ప్రయాణించిన ఏకైక మాజీ ముఖ్యమంత్రి ఆయన. తన ముత్తాతకి చెందిన చాలా పాతదైన చిన్న ఇంటిలో నివసించాడు. ముఖ్యమంత్రిగా తనకు వచ్చిన జీతం మొత్తాన్ని పార్టీకి విరాళంగా ఇస్తూ, నెలకు కొద్దిపాటి మొత్తాన్ని అలవెన్స్‌గా తీసుకునేవాడు. తను, తన భార్య చాలా సాధారణ జీవితం గడుపుతూ, మన దేశానికి సాధ్యమైనంత ఉత్తమంగా సేవ చేశాడు. ఆయనే త్రిపుర రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన మాణిక్ సర్కార్.

గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ కొంతమంది ఉన్నత స్థాయి వ్యక్తులను కిడ్నాప్ చేసిన తర్వాత, కర్ణాటక ప్రభుత్వం అతనికి జెడ్ ప్లస్ భద్రతను ఇవ్వడానికి ముందుకొచ్చినా దానిని అతను వినమ్రంగా తిరస్కరించాడు. తన భద్రత కారణంగా ట్రాఫిక్ జామ్‌లను కలిగించకూడదనుకొని రోజూ తన ఉద్యోగులతో కంపెనీ బస్సులో తన కార్యాలయానికి వెళ్ళేవాడు. ఆయనే ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి.

పదవి వస్తే చాలు, దాన్ని అడ్డం పెట్టుకొని నాలుగు రాళ్ళు వెనకేసుకోవడం, అధికారం చెలాయించడం, దౌర్జన్యం చేయడం లాంటి సమాజంలో జీవిస్తున్న మనకు మానిక్ సర్కార్, నారాయణ మూర్తి లాంటివారు సాధారణ జీవితాన్ని ఎంచుకోవడం చాలా వింతగా అనిపిస్తుంది. అనేకులకు ప్రోత్సాహాన్ని ఇస్తుంది. మనలో చాలామందికి అవకాశాలు లేక సింపుల్‌గా జీవిస్తున్నామే గానీ, అవకాశమొస్తే మనల్ని అదుపు చేయడం కష్టమవుతుంది.

సాధారణ జీవనశైలి అంటే ఏమిటి? జీవితంలో ఐదు వేర్వేరు పరిస్థితులు ఉంటాయని 'బిబ్లికల్ ఎథిక్స్' అనే పుస్తకంలో రాబర్ట్‌సన్ మెక్విల్‌కిన్ వివరిస్తాడు. 1. నిరుపేదరికం – తినడానికి తిండి ఉండదు, తల దాచుకోడానికి ఇల్లుండదు. 2. పేదరికం – తినడానికి తిండి, తల దాచుకోడానికి ఇల్లు ఉంటాయి కాని తక్షణ భవిష్యత్తు కొరకైన జీవనాధారం ఉండదు. 3. సామాన్య జీవన విధానం – సమాజం చేత నిర్వచింపబడిన మౌలిక సదుపాయాలుంటాయి. 4. ఐశ్వర్యం – అవసరాలను మించిన ఆస్తిపాస్తులు. 5. సిరిసంపదలు – సమృద్ధియైన ఐశ్వర్యం, కాపుదల కోసం నిలవచేసుకొనబడి యున్నది లేదా విచ్చలవిడిగా జీవించడానికి వాడుకొనబడుతుంది. ప్రాపంచిక దృష్టికోణంలో, పరపతి చిహ్నంగా చూచే వస్తువులకోసం ప్రాకులాడటం. ఇటీవలే విడుదలైన వస్తువును కొనుగోలు చేయడం.

సాధారణ జీవితాన్ని ఎంచుకునే వ్యక్తులు తమకు అవసరమైన వాటిపై మాత్రమే దృష్టి పెడతారు. వారి జీవితానికి అవసరం లేని వాటిని పరిమితం చేస్తారు. అవసరానికి మించిన ఆస్తులకోసం, సిరిసంపదల కోసం ప్రాకులాడకుండా, దేవుడిచ్చిన వాటితో తృప్తికలిగి జీవిస్తూ సామాన్య జీవన విధానాన్ని గడుపుతారు. ఐశ్వర్యం, సిరిసంపదలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చేవారు, సాధారణ జీవనశైలిని కలిగియుండలేరు, సువార్త పనిలో పాల్గొనలేరు, సమర్థవంతంగా చేయలేరు.

నిత్యుడు, సర్వాధికారి, సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞాని, సర్వవ్యాపి, సర్వసృష్టికర్తయైన యేసుక్రీస్తు ప్రభువు పాపులైన మానవాళి రక్షణ కొరకు, వారికి నిత్యజీవాన్ని ఇవ్వడం కోసం ఈ భూమి మీద జన్మించినప్పుడు ఒక సాధారణమైన వాడిగా జన్మించి సాధారణ జీవితాన్ని గడిపాడు. శిష్యులకు కూడా సాధారణ జీవనశైలి కలిగియుండడం నేర్పించాడు. యేసు తనను అనుసరించే వారందరు కూడా తన వలె సాధారణ జీవనశైలి కలిగియుండాలని కోరుతున్నాడు.

క్రీస్తు ప్రభువును పోలి నడచుకున్న యుఇయస్‌ఐ వ్యవస్థాపకులు ప్రొ. ఇనాక్ గారు సాధారణ జీవనశైలిని ఎంచుకున్నాడు. దేవుని వాక్యానికి లోబడి జీవిస్తూ, తన జీతంలో ఎక్కువ భాగం పూర్తికాల సేవకులకు, భిక్షగాళ్ళకు, విధవరాళ్ళకు...ఇచ్చేవాడు. ఎప్పటికప్పుడు ప్రభువు మీద ఆధారపడేవాడు.

సాధారణ జీవనశైలికి మరో మంచి మాదిరి స్టైరెట్ దంపతులు. వీరు 1939 నుండి 1948 వరకు ఉత్తర ఇండియాలోని కాన్పూర్‌లో ఉన్నారు. ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో వారు హిందీని నేర్చుకుని, భారతదేశ పరిస్థితులను అర్థం చేసికొని, గ్రామాలలో పరిచర్య చేశారు. చాలాకాలం వారు గుడారాలలో నివసించారు. వారు కనీస సౌకర్యాలతో నివసించడంలో సంతృప్తి చెందేవారు. వారికి బయటికి పొగవెళ్ళే వంటగది ఒకటి ఉండేది, నార్టన్ గారు చెట్ల క్రింద కూర్చొని టైప్ చేసికొనేవారు. కోటగిరిలోని హైఫీల్డ్‌ను కొని దాన్ని ఉచితంగా యుఇయస్‌ఐ పరిచర్యకు ఇచ్చేశారు.

యేసుక్రీస్తు మనస్సు కలిగి, ఆయన్ను సంపూర్ణంగా అనుసరించడానికి, దేవుని రాజ్యాన్ని వెంబడించడానికి తీర్మానించుకొన్నవారు తమకున్నవి వదులుకొని, ప్రతి పరిస్థితిలో, పరిచర్యలో సాధారణ జీవనశైలిని కలిగి ఉన్నారు. అలాగే, క్రీస్తునందు విశ్వాసముంచిన మనం కూడా మన ప్రవర్తనలో సాధారణ జీవనశైలిని కలిగి ఉండాలి. అంతేకాకుండా, ప్రేమ, కరుణ కలిగి యేసుక్రీస్తు సేవ చేసినట్లుగా దేవుని సేవించుటలో, ఇతరులకు సేవచేయుటలో, పరిచర్యలో, వ్యక్తిగత విషయాలలో సాధారణ జీవన శైలిని కలిగి ఉందాం.

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume V - Issue VI, June 2022
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

LIVING SIMPLY, LIVING FULLY 4

జారిపోతావు... జాగ్రత! 7

కాథరినా వాన్ బోరా 12

ఈ కథకు పేరెందుకు? 24

సాక్ష్యం 26

సింపుల్ లైఫ్ 28

## EDITORIAL BOARD

Editor and Publisher:

Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:

Mr. K. John Bhushanam, Hyderabad

Litt. Dept. Secretary: Mr. T. Nani Babu, Hyderabad

**Members:**

Mrs. P. Ruth Vinay, Rangareddy

Mr. S. Simon, Hyderabad

Mrs. P. Raja Kumari, Hyderabad

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765
**Note:** This account is only for VV & Literature purchases

Theme for

**July'22 - Upskill & Upgrade**

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు



Live Simply, Love Generously,
Care Deeply, Speak Kindly,
Leave the rest to God

- Ronald Reagon

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)**

విద్యార్థులకు - రూ. **150/-**

గ్రాడ్యుయేట్లకు - రూ. **300/-**

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**

విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. **2000/-**

**సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**

ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. **2000/-**



# Living Simply Loving Fully

– **Ch. Appala Raju**

**In a world of consumerism, simple living seems to be distasteful and outdated. This is unfortunately true even in the church today. There is an unseen link between Simple living and Loving God and the people. It is a freedom that we enjoy in God not imitating the world.**

## Simple Living

Simple living is a way that you choose to live, as believers, according to the word of God and according to the need, not going after worldly order. Saying NO to some things and practices in the world needs courage and gives focus. It calls for introspection whether we are fully satisfied in God, or in the things of the world.

> **Some people's lives appear to be simple but amass the riches in banks and properties. Ironically, all their savings in simple living is to bless themselves for comforts/luxuries.**

Fortunately, we have plenty of examples in the lives of contemporary people and characters in the Bible, more importantly, in our Lord Jesus Christ. Being the creator of the heaven and the earth, chose to be born in a simple but faithful and obedient family, to show that BLESSING is not in riches, nor in success, but living according to the will of God. Joseph, Mary and our Lord lacked riches of the world, but did not lack the works and the will of God in their lives.

Some people live exuberant lives, glory in their fortune in this life and forget that it is not our permanent abode, we all have to leave for the best.

Some people's lives appear to be simple but amass the riches in banks and properties. Ironically, all their savings in simple living is to bless themselves for comforts/luxuries.

*Storing up earthly treasures isn't simply wrong. It's just plain studip*[1].

Actually it is sinful to have unproportionate riches or lifestyle in a world of need and hunger all around us. I remember our pastor was admonishing and practicing not to have more than a house. Unfortunately, we are imitating the world to amass riches, as if-in-case-God-fails, we have plan B of taking care of ourselves.

As believers, we need to consider Minimalism, a kind of lifestyle free from many nonessential things, riches and distractions to focus on what is important in life.

Defining the NEED is becoming the issue here, though it is subjective, but God's word has plenty of wisdom and examples to follow to decide what is needed as sojourners and what is not.

Moses made a choice to forego riches and power of Egypt to bear the shame with people of God[2]. He was wise to lose lesser earthly riches to gain greater eternal riches.

May we make wise choices which suit simple living in dressing, food, furniture, cars, Jobs/Businesses, children's education, sending them abroad for studies, procuring properties etc.

## Loving Fully

Having made simple living choices we have freedom to love God and people with our time and treasure.

Time is an invaluable resource which



can be redeemed and spent with God and family. Many godly people regret that they couldn't spend more time with God and family.

## Loving God

God deserves our time as we belong to him and we are going to be with Him all the time. Our eternal life starts here on earth and extends to eternity. So it is wise to make time to God as much as possible in this life itself, which saves us many heartaches.

## Loving Family

Family is the most important institution God gave us to achieve his will. We need to make it happen with our time and effort, it is not automatic and can not afford to take it for granted. I cannot insist enough to spend time with the family. Making time for one another in family is seriously lacking as demands of life are pulling us in various directions, simple living would help us greatly to make it happen. We need to be ready to be radical and bold to make decisions, even to take a break in career, change careers to make time. We can not be victims of our decisions according to the demands of life. Make sure that children are taken care of fully by the parents,train them as much as possible, and do not delegate the responsibility of teaching and training in the family to others. That is the great responsibility with guaranteed returns and satisfaction.

*I regret that I didn't spend more time with my family - Billy Graham*.

## Loving Others

It is a command and responsibility to love others. Praying for others is the best thing to do which demands our time. We need to use our talents to bless others, whether it is counseling (MPC), helping in studies, career, ministering through singing, leading Bible studies, preaching so on and so forth.

By saving money with simple living, we can help people with our resources:

Regular support to the ministries like Missions, Pastors, Needy in our families, NGOs, Widows, Orphanages etc. Need is enormous as foreign funding is being stopped.

Along with tithe to God, take another tithe to poor to begin with, giving can be increased further as you earn more. It is blessed to give than to receive.

## Conclusion

It is God's command not to covet but to be fully satisfied with him. It is our joy in obedience to look to God for wisdom and direction as to how to live wisely making right decisions about our career, family and ministry.

## Bibliography:


1.The Treasure Principle, Life Change Books, Randy Alcorn.

2.Christianity Today Interview Q&A with Billy Graham, Nov 7 2008.



**Ch Appala Raju,** Software Professional, Houston, USA.




# జారిపోతావు... జాగ్రత్త!

– యం. గాలెయ్య

**2022లో అబ్బాయిలు**

చిరిగిన జీన్స్, చెదరిన జుట్టు, మాసిన గడ్డం, నలిగిన చొక్కా, వెరైటి హెయిర్ కటింగ్, చెవికి పోగు, చెవిలో ఇయర్ ఫోన్, ఒక్క చేతిలో స్మార్ట్ ఫోన్, మరో చేతిలో గర్ల్ ఫ్రెండ్ చెయ్యి....

**అమ్మాయిలు**

చిరిగిన జీన్స్, వదిలేసిన జుట్టు, బిగుతైన బట్టలు, చెవిలో ఇయర్ ఫోన్, ఒక చేతిలో స్మార్ట్ ఫోన్, మరో చేతిలో బాయ్ ఫ్రెండ్ చెయ్యి....

కాలేజీ క్యాంపస్‌లో అబ్బాయిలు, అమ్మాయిలు ఒకరిని ఒకరు చూసుకోని సిగ్గుపడే రోజుల నుండి, అమ్మాయిలు, అబ్బాయిలు ఒకరి భుజాల మీద ఒకరు చేతులేసుకొని తిరిగే సిగ్గులేని రోజుల వరకు మనం వచ్చాం.

ఎంత చిరిగితే అంతా ఫ్యాషన్, ఎంత ఒళ్ళు కనిపిస్తే అంతా సెలబ్రిటీ,

> "మన సేవ పొలం ఈ–తరమే, సోషల్ మీడియా తరమే అన్నది అర్థం కావాలి.

ఎంత వెరైటీగా జుట్టు ఉంటే అంత ట్రెండ్‌గా ఫీలవుతున్న రోజులివి.

బోల్డ్ డ్రెస్‌లు, బోల్ట్ ఇంటర్వ్యూలు, బోల్ట్ డైలాగ్స్, ఫ్రాంక్ వీడియోలు, రియాల్టీ షోలు, వెబ్ సీరిస్‌లు, ఓటిటి ప్లాట్‌ఫామ్‌లు, ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎంజాయ్ మెంట్స్, లవ్ ఎఫైర్స్, లవ్ ఇన్ రిలేషన్స్, డేరింగ్, డేటింగ్, పెళ్ళికి ముందే శారీరక సంబంధాలు, అబార్షన్‌లు, అత్యాచారాలు, అపవిత్రత, అశ్లీలత, పోర్నోగ్రఫీ, ఆత్మహత్యలు.

ఇలా చెప్పుకుంటూ పోతే... ఈ తరపు యువతరాన్ని, విద్యార్థి లోకాన్ని ఎన్నో ఎన్నెన్నో పట్టి పీడిస్తున్న ట్రెండ్స్‌ని, విషయాలను అర్థం చేసుకోగలం.

ఎందుకంటే, నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో (యన్‌సిఆర్‌బి) వారి రిపోర్ట్ మనం చూస్తే, వెన్నులో వణుకు పుడుతుంది. 2019 సం॥లో ప్రేమ పేరుతో 384 మంది చంపబడ్డారు, 10,355 మంది ఆత్మహత్య చేసుకున్నారు. 2020 సం॥లో 32,033 మంది అమ్మాయిలు అత్యాచారాలకు గురైయ్యారు. దాదాపుగా 53% అబ్బాయిలు, 74% మంది అమ్మాయిలు 15–17 సం॥రాల వయస్సులోనే పెళ్ళికి ముందు తమ కన్యత్వాన్ని కోల్పోతున్నారు. ఇంతగా మన విద్యార్థి లోకం పాడైపోతుంది.



ఇంతగా దిగజారి ప్రవర్తించటానికి గల కారణాలలో ప్రధానమైనవి స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా అనే సంగతి మనకు తెలిసిందే. ఎందుకంటే, ఇప్పటివరకు 46 కోట్ల 70లక్షల మంది యాక్టివ్ యూజర్స్ మన దేశంలో ఉన్నారు.


సోషల్ మీడియా తెచ్చిన లాభమెంతో తెలీదు గాని తెచ్చిన నష్టం తరగనంత సమయాన్ని, సంపదని, సంతోషాన్ని, సంబంధాలను, సాంఘిక విలువలను అన్నింటిని పాడుచేసింది, ఇంకా మరి ఎక్కువగా పాడు చేస్తునే ఉంది.

'తప్పు' అంటే ఏమిటి? ఏది తప్పు కాదు. ఎవరికి నచ్చినట్లు వారుంటారు. ఎవరి జీవితం వారి ఇష్టం అని ప్రశ్నించేంతగా, ఏది తప్పు కాదని సమర్థించుకొనే పరిస్థితి లోనికి మనం వెళ్ళిపోయాం. 'తప్పు' చెయ్యడం అనేది చాలా సాధారణమై, బరితెగించి బ్రతకడం ఫ్యాషనైంది.

అయితే, "దావీదు దేవుని సంకల్పము చొప్పున తన తరము వారికి సేవ చేసి నిద్రించెను" (అపొ.కార్య 13:36) అనే మాటను గమనించినప్పుడు మనం కూడ మన తరానికీ, ఈ తరమునకే సేవ చేయుటకు పిలువబడ్డాం అనే సంగతి అర్థం కావాలి, అంగీకరించాలి. ఛీ... ఛీ... ఈ కాలపు విద్యార్థులు ఇలా ఉన్నారేంటి, మా రోజులలో ఎలా ఉండేవారు అని అనుకోడానికి అవకాశమే లేదు. అలా ఆలోచించటం కూడా సరైనది కాదు. మన సేవ పొలం ఈ–తరమే, సోషల్ మీడియా తరమే అన్నది అర్థం కావాలి.

మత్తయి 5:13–16 వచనాలు గమనిస్తే... మీరు లోకమునకు ఉప్పయి ఉన్నారు. మీరు లోకమునకు వెలుగైయున్నారు. మనుష్యులు మీ సత్క్రియలను చూచి... తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి. ఈ వాక్య భాగాన్ని ఆలోచిస్తున్నప్పుడు, ఈ– తరానికి, సోషల్ మీడియా తరానికి విశ్వాసులైన మనం ఉప్పు, వెలుగైయున్నాం. అంతమాత్రమే కాదు, మన సత్క్రియల ద్వారా మనం వెలుగును అందించాల్సిన బాధ్యత మనకుంది.

"విద్యార్థిలోకం ఇంతలా దిగజారి ప్రవర్తిస్తున్న సమాజాన్ని చూస్తున్నప్పుడు ప్రశ్నించాల్సింది సమాజాన్ని కాదు, ప్రశ్నించాల్సింది ఉప్పును మరియు



“విద్యార్థిలోకం ఇంతలా దిగజారి ప్రవర్తిస్తున్న సమాజాన్ని చూస్తున్నప్పుడు ప్రశ్నించాల్సింది సమాజాన్ని కాదు, ప్రశ్నించాల్సింది ఉప్పును మరియు వెలుగును” – జాన్ స్టాట్

వెలుగును” అని  జాన్ స్టాట్ అంటాడు. కాబట్టి విలువలు ఏమాత్రం లేని సమాజాన్ని, తరాన్ని కాదు ప్రశ్నించాల్సింది ఉప్పు, వెలుగు అని చెప్పుకుంటున్న మనల్ని ప్రశ్నించుకోవాలి.

లోకం వైపు మన వేలు చూపించడం అలవాటు అయిపోయింది, మనవైపు వేలు చూపించుకోవడం మరచిపోయాం.కాబట్టి దయ ఉంచి మన వైపు మనం చూసు కొందాం, మన లోపలికి మనం తొంగి చూసు కొందాం. లోకం తీరు ప్రక్కన బెట్టి, మన తీరు ఎలా ఉందో అని ఆలోచిద్దాం.

సాధారణంగా మనందరిలో పాప స్వభావం ఉంది. అలాగే మన చుట్టున్న లోకంలో పాపం ఉంది. కాబట్టి, మనతో మరల పాపం చేయించడానికి సాతాను ప్రయత్నిస్తూనే ఉంటాడు.

కాబట్టి మనం విశ్వాసులమైనప్పటికీ ఈ–తరంతో పాటు సోషల్ మీడియా తరంతో కలిసిపోయి, మురికిని అంటించుకునే అవకాశాలు చాలా ఎక్కువ ఉన్నాయి. జారిపోయే ప్రమాదం ఉన్నదని అర్థం కావాలి.

ఒకసారి మన వైపు మనం చూడగల్గితే...

నిద్ర లేవగానే మనం చేసే మొదటి పని, నిద్రపోవడానికి ముందు చేసి చివరి పని... మనలో చాలా మందిమి  “స్మార్ట్ ఫోన్” ను చూడడమేనని ఒప్పుకోక తప్పదు. మనం కొంచెం నిదానంగా మన గురించి మనం ఆలోచిస్తే మన సెల్ఫీలు, స్టేటస్‌లు, మనం చూసే సూపర్ లీగ్‌లు, రియాల్టీ షోలు, సోషల్ మీడియా అకౌంట్స్... ఇలా చెప్పుకుంటూపోతే బయటి వ్యక్తుల కంటే మనమేమి తక్కువ కాదు, మనమేమి తీసిపోలేదు అనే సంగతిని తెలియచేస్తాయి.

ఈ మధ్యకాలంలో మన వాట్సాప్ స్టేటస్‌లలో గూడ్స్ రైలు బోగీల కంటె ఎక్కువగా మన స్టేటస్‌లో ఫోటోస్ మనం చూస్తున్నాము. వీటిల్లో పర్సనల్ ఫోటోలు, భార్యభర్తలు చాలా దగ్గరగా ఉన్న ఫోటోలు, విశ్వాస విద్యార్థులైతే సినిమాలలోనికి కొన్ని సీన్‌లు, సినిమా హీరోల డైలాగ్స్.. ఇంకా చెప్పుకోలేనంతగా వారి స్టేటస్‌లు మారుమ్రోగుతున్నాయి. వీటిని పెట్టడానికి, అరగంటకోసారి ఎంతమంది చూశారని చూసుకోవడం కోసం ఎంతో సమయాన్ని వృధా చేస్తున్నాము. మనం ఒప్పుకోవాల్సిన మరో విషయం ఏమిటంటే మనలో చాలామంది జబర్దస్త్‌కి, బిగ్‌బాస్‌కి, ఐపియల్‌కి, సీరియల్స్‌కి, సినీతారలకు, రాజకీయ నాయకులకు అభిమానులుగా ఉన్నారు.

“దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగం చేసుకొనుచు.. అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి” (ఎఫెసీ 5:15). జాగ్రత్త.. మన సమయం, సంపద, సంతోషం దేని కోసం ఖర్చుపెడుతున్నామో అదే మన ‘దేవుడు’. మనం రోజులో 5 నిమిషాలో, 10 నిమిషాలో దేవునికి ఇచ్చి, గంటలు స్మార్ట్‌ఫోన్‌కి, సోషల్‌మీడియాకి ఇస్తున్నామంటే ‘స్మార్ట్‌ఫోన్’నే మన దేవుడు. సోషల్‌మీడియానే మన ‘ఆరాధ్య దైవం’ కాదా? నెలలో దేవుని సేవకిచ్చే కానుక కంటే ఫోన్ కోసం వాడే డబ్బులు ఎక్కువైతే.. జాగ్రత్త. మౌనధ్యాన సమయం కంటే ఫోన్ దగ్గరే సంతోషం దొరకుతుంటే.. జాగ్రత్త. ఒక రోజంతా వాక్యం, ప్రార్థన లేకుండా హ్యాపీగా ఉండగల్గి ఫోన్ లేకుండా ఉండలేకపోతున్నావు అంటే.. జాగ్రత్త. సాతాను మనల్ని సులువుగా ఎలా ట్రాప్

చేస్తున్నాడో గమనించాలి. తాను నిలుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను (1 కొరింథీ 10:12).

సోషల్‌మీడియా ఎక్కువగా పాపాన్ని, లైంగికతను, అనుకరణలను ప్రమోట్ చేస్తుంది. చాలాసార్లు మనము ఒకటి చూద్దాం అని ఫోన్‌ని పట్టుకుంటాము, కానీ ఏదో చూడకూడనివి చూసి, ఛీ.. చూడకుండ ఉంటే బాగుండు అని మదనపడిపోతుంటాము. కొన్నిసార్లు ఈ రోజులలో ఇది చాలా కామన్‌లే అని సర్దిచెప్పుకుంటాము.

### సోషల్ మీడియా తెచ్చే అనర్థాలు, అనారోగ్యాలు

#### అనర్థాలు

తప్పుడు సమాచారం, తప్పుడు సంబంధాలు, అనవసరపు షాపింగ్, తప్పుడు ఆలోచనలు, సమయం, డబ్బు వృధా, పోర్నోగ్రఫీ, మోతాదుకు మించిన అశ్లీలత, అపరాధ భావన...

#### అనారోగ్యాలు

ఒత్తిడి, ఉద్రేకం, దూకుడు స్వభావం, దాడి చేసే స్వభావం, ఓపిక లేకపోవడం, నిద్ర లేమి, తలపోటు, ఎముకల దగ్గర జాయింట్స్ నొప్పి, జ్ఞాపక శక్తి కోల్పోవటం, రాత్రిళ్ళు మేల్కొనడం, ఆత్మహత్యలకు ప్రేరేపించడం, షేర్ చేసి, లైక్‌ల కోసం, కామెంట్స్ కోసం ఆత్రుత పడటం, నిరుత్సాహపడటం...

ఇలా చెప్పుకుంటే ఎన్నో అనారోగ్యాలకు, మానసిక సమస్యలకు సోషల్‌మీడియా పెద్ద కారణంగా మారిపోయింది.

సోషల్ మీడియా మెల్లమెల్లగా ఆశ పుట్టిస్తుంది, కొద్దికాలానికి దురాశగా మారుతుంది, మరికొద్ది కాలానికి 'పాపం'గా మారుతుంది. తర్వాత పాపం పరిపక్వమై మరణానికి తీసుకెళుతుంది. ఏదైనా ఆపరేషన్ చేస్తున్నప్పుడు మత్తుమందు ఇస్తే, ఎంతో గమ్మత్తుగా ఎంత గాయమైనా అర్థం కాదో.. అలానే సోషల్ మీడియా మత్తు ఇచ్చి గాయం చేస్తుంది. ఎర చూపించి, వలలో వేసుకుంటుంది. అందులో పడి నలిగిపోతూ, బయటపడే మనస్సు లేక, మార్గం లేక దేవునికి దూరం అయిపోతున్నాం. పరిశుద్ధులమనే పేరే గాని పాపంతోనే కలిసి జీవిస్తున్నాం, పాపంలోనే సంతోషిస్తున్నాం.

పరిశుద్ధ గ్రంథానికి అప్పగించుకోవాల్సిన జీవితాలను మొబైల్‌ఫోన్‌కి, సోషల్ మీడియాకి అప్పగించుకొన్నాము.

### సోషల్ మీడియాకి చిక్కకుండా ఉండాలంటే..

1. నోటిఫికేషన్స్ సెట్‌అప్ మార్చుకోవాలి.
2. రాత్రి 10 గం॥ల తర్వాత ఫోన్ ముట్టుకోకుండా ఉండాలి.



3. చదువుతున్నప్పుడు (వాక్యం, పుస్తకాలు) ఫోన్ ముట్టుకోకుండ ఉండాలి.
4. ఆన్‌లైన్ గేమ్స్ మొబైల్‌లో లేకుండా చూసుకోవాలి.
5. అపోజిట్ జెండర్‌తో వాట్సాప్ చాటింగ్‌లు, మెసేజ్‌లు, ఫోటోలు షేర్ చేసుకోకుండా చూసుకోవాలి. సోషల్ మీడియాలో అమ్మాయిలతో/ అబ్బాయిలతో జాగ్రత్తగా ఉండాలి.
6. ఉపయోగంలేని, అవసరం లేని వాట్సాప్ గ్రూప్‌లలో నుండి బయటకు రావాలి.
7. ఒంటరిగా ఉన్నప్పుడు సోషల్ మీడియా వైపు కన్నెత్తి కూడ చూడకుండా ఉండాలి.

యోసేపు జీవితాన్ని జ్ఞాపకం చేసుకొందాం. అవకాశాలు మెండుగా ఉన్నా పాపం చేయలేదు. దాగి ఉన్న ఆశ, అందివచ్చిన అవకాశం పాపానికి



పునాది. కన్నుతో చూసింది ఆలోచనలలోనికి వెళ్తుంది. ఆలోచనలలో నుండి ఆశ పుడుతుంది. ఆశ దురాశగా మారుతుంది. దురాశ పాపమును కంటుంది. పాపం చివరికి 'మరణం'నకు దారి తీస్తుంది (యాకోబు 1:14-15). చూస్తే తప్పేముంది అనుకుంటాం కాని అక్కడనే ఆగలేం, చేసేంతవరకు వెళ్తాం. చివరికి చేస్తే తప్పేముంది అని ప్రశ్నిస్తాం. దేహమునకు దీపం కన్ను. కన్ను చెడిపోతే దేహమంతా చీకటి అవుతుంది (మత్తయి 6:22). వ్యభిచారానికి, జారత్వానికి మొదలు మోహపుచూపులే (మత్తయి 5:28).

సోషల్ మీడియా బానిసత్వంలో బ్రతకటం కంటే దేవునికి, ఆయన వాక్యానికి అప్పగించుకోవటం క్షేమము...

**ముగింపు**

నేనే దేవుడను. మీరే నాకు సాక్షులు (యెషయా 43:12). సమస్త ప్రవర్తన యందు పరిశుద్ధులై ఉండుడి (1 పేతురు 1:16) అని దేవుని వాక్యం చెబుతుంది. విలువలు లేని ఈ-తరానికి, దిగజారి ప్రవర్తిస్తున్న సోషల్ మీడియాకు, దేవుడులేని విద్యార్థులకు మనమే సాక్షులము. సమస్త ప్రవర్తనలో పరిశుద్ధతను చూపించాల్సిన బాధ్యత గల విశ్వాసులం. ఈ-తరానికి మాదరికరమైన ఇయు విద్యార్థులం, గ్రాడ్యుయేట్‌లం. మనమంతా దేవుని పర్యవేక్షణలో ఉన్న వ్యక్తులం. దేవుడు మనకు ఇంద్రియ నిగ్రహము గల ఆత్మనే ఇచ్చెను (2 తిమోతి 1:7). కాబట్టి దేవుని మహాకృప ద్వారా సోషల్ మీడియా మీద జయాన్ని ప్రకటిద్దాం.

**యం.గాలెయ్య,** భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్, వెస్ట్ గోదావరి

✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦

## మే '22 పజిల్ - ఫిలిప్పీయులకు (1 - 4 అధ్యాయాలు)

**జవాబులు**

**అడ్డం**

1. జీవవాక్యమును
3. ప్రతివానిమోకాలు
5. ఫలసాధనమైన యెడల
7. విజ్ఞాపనల
8. పెంటతో
10. ఐశ్వర్యము
11. అంతము
12. బంధకముల
13. బహుమానమును
15. సొంతరక్షణను
17. ఇశ్రాయేలు
19. జీవించుటయే
20. థెస్సలొనీకయ

**నిలువు**

1.జీవగ్రంథము
2.విస్తారఫలము
4.ప్రబలమగుటకే
6.ఇతరుల కార్యములను
9.ఉన్నతమైన పిలుపు
14.బెన్యామీను
16.తగ్గించుకొనెను
18.యువొదియ

విజేత: వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి



1499-1552

# కాథరినా వాన్ బోరా

– రూత్ వినయ్

**కా**థరినా వాన్ బోరా, ఈమెను కేథరీన్ లూథర్ అని కూడా పిలుస్తారు. 1525లో మార్టిన్ లూథర్ ను వివాహం చేసుకున్న ఒక సన్యాసిని (Nun). ఆమె కొంతమంది తోటి సన్యాసినులతో కలిసి, 1523లో లూథర్ సహాయంతో వారి కాన్వెంట్ నుండి తప్పించుకుంది. కాథరినా లూథర్ జీవితంలో పురికొల్పునిచ్చే శక్తిగా గుర్తించబడింది. అతని సంస్కరణ ఉద్యమానికి ప్రేరణగా అతని తరువాతి రచనలలో సహాయపడింది.

1523కి ముందు ఆమె జీవితం గురించిన వివరాలు ఏమీ తెలియవు. ఆమె వైవాహిక జీవితం గురించిన వివరాలు ఎక్కువగా లూథర్ వ్రాసిన లేఖల నుండి మాత్రమే తెలుసుకోగలము. ఆమె వారి గృహ మరియు ఆర్థిక వ్యవహారాలకు తిరుగులేని నిర్వాహకురాలు. వారికి అవసరమైన అన్ని ఆచరణాత్మక విషయాలపై దృష్టి సారించింది మరియు లూథర్‌కు వ్రాయడానికి, బోధించడానికి మరియు ఉపన్యాసం చేయడానికి సమయాన్ని మరియు స్థలాన్నిసిద్ధపరిచేది. ఆమె గృహ విధులతో పాటు, తమ ఆరుగురు పిల్లలను పెంచే భాధ్యతను నిర్వర్తించేది. వారి వ్యవసాయాన్ని మరియు సేవకులను పర్యవేక్షించింది. లూథర్‌కు అతని చర్చిని

అభివృద్ధి చేయడంలో సహాయం చేసింది. లూథర్‌తో ఆమె వివాహం, ఆ తరువాత చాలా మంది అనుసరించే నమూనాగా ఎంచబడింది.

### బాల్యం మరియు కాన్వెంట్ జీవితం

కాథరినా వాన్ బోరా 1499 జనవరి 29న జన్మించినట్లు భావిస్తున్నారు, అయినప్పటికీ ఆమె పుట్టిన తేదీ నమోదు కాలేదు. ఆమె తల్లితండ్రులు జోహన్ వాన్ బోరా, అన్నా వాన్ హాగ్విట్జ్. 1504లో ఆమె తల్లి చనిపోయినప్పుడు, తండ్రి పునర్వివాహం చేసుకొని, కాథరినాను బ్రెహ్నాలోని సెయింట్ క్లెమెన్స్ (Saint Clemens in Brehna) దగ్గరకు పంపించి సన్యాసినిగా పెంచారు.


ఆ దినాలలో ఎక్కువ మంది ఆడపిల్లలు ఉన్నవారు మరియు వారందరికీ కట్నాలను అందించడానికి తగినంత వనరులు లేకుంటే లేదా వారికి భద్రత మరియు విద్యను అందించాలనుకునే వారు తమ కుమార్తెలను కాన్వెంట్‌కు పంపడం అనేది చాలా మంది తల్లిదండ్రులు తీసుకునే ఎంపిక. చాలా మంది మహిళలు, ఏ వయస్సులోనైనా, వైవాహిక జీవితంలోని అనిశ్చితి మరియు ప్రసవ ప్రమాదాల కంటే తమ కోసం సన్యాసినుల జీవితమే మేలుకరమని ఎంచేవారు. పండితులు ఫ్రాన్సిస్ మరియు జోసెఫ్ గీస్ ఇలా వ్యాఖ్యానించారు: ఉన్నత-తరగతి మహిళలకు, కాన్వెంట్ అనేక ప్రాథమిక అవసరాలను తీర్చింది. ఇది వారి కుటుంబాలు భర్తలను కనుగొనలేకపోయిన అమ్మాయిలను స్వీకరించడం ద్వారా వివాహానికి ప్రత్యామ్నాయాన్ని అందించింది. ఇది మతపరమైన వృత్తిగా భావించి, వివాహం అనవసరమైనది అనియు లేదా కాన్వెంట్‌లో తమను తాము వేరుచేసుకునే జీవన విధానాన్ని ఇష్టపడే మరియు వివాహం వద్దనుకునే స్త్రీలకు ఇది ఒక ఆశ్రయ స్థానం.

కాన్వెంట్‌లు తమ కుమార్తెలను అపహరించడానికి ప్రయత్నించే రాజకీయ ప్రత్యర్థుల నుండి రక్షించడానికి లేదా శక్తివంతమైన మహిళలను ఉంచడానికి కూడా ఉపయోగపడేవి. కాథరినా దాదాపు పదేళ్ల వయస్సు వరకు బ్రెహ్నాలోని సన్యాసినుల ద్వారా విద్యాభ్యాసం చేసిన తరువాత నింబ్‌షెన్ లోని మారిన్‌థార్న్ కాన్వెంట్‌కి (the convent of Marienthorn in Nimbschen) మారింది. అక్కడ తన తల్లి తరపు బంధువురాలు కూడా ఉంది. ప్రార్థనలు, సేవలు, తోటల పెంపకం, ఇంటి పనులు మరియు కొన్ని సందర్భాల్లో, మాన్యుస్క్రిప్ట్‌లను రూపొందించడం లేదా ప్రార్థన పుస్తకాలను తయారు చేయడం వంటి రోజువారీ దినచర్యలను కలిగి ఉండి, కాన్వెంట్‌ను నడిపించే మఠాధిపతి యొక్క అధికారానికి లొంగి మరియు విధేయతతో సన్యాసినులు జీవితాన్ని గడిపవలసి ఉంటుంది. మఠాధికారుల వస్త్రాలను ఎంబ్రాయిడరీ చేయడానికి మరియు చాలా సందర్భాలలో, సమాజంలో ఔట్‌రీచ్ కార్యక్రమాలు మరియు జబ్బుపడినవారికి చికిత్స చేయడానికి సన్యాసినులను వినియోగించేవారు. సన్యాసినులు కాన్వెంట్ నుండి బయటకు వెళ్ళవచ్చు, కానీ బయటి ప్రపంచంతో వారి పరస్పర చర్యలు ఖచ్చితంగా పర్యవేక్షించబడతాయి.

ఆమె వైవాహిక జీవితంలోని తరువాతి సాక్ష్యాల ఆధారంగా, కాథరినా నర్సింగ్, పరిపాలన, వ్యవసాయం, ఇంటి పనులు మొదలగు వానిలో ప్రవీణురాలని చెప్పబడింది. ఎందుకంటే ఆమె లూథర్‌తో వివాహం జరిగిన కొద్దికాలానికే ఈ రంగాలన్నిటిలో అసాధారణమైన నైపుణ్యాన్ని కనబరిచింది.

### లూథర్ సంస్కరణలు

మార్టిన్ లూథర్ యొక్క 95 సిద్ధాంతాలను జర్మన్ భాషలోనికి అనువదించబడి, 1518లో ప్రచురించబడిన తర్వాత, చర్చితో అతని వైరుధ్యం గురించిన వార్తలు 1518 లేదా 1519లో నింబ్‌షెన్‌కు చేరాయి. ఈ వివాదం 1520లో తీవ్రమైంది. డిసెంబరులో లూథర్ పోపు పత్రికను దహనం చేయడం మరియు జనవరి 1521లో అతని బహిష్కరణతో ముగిశాయి.



ఏప్రిల్ 1521లో డైట్ ఆఫ్ వార్మ్స్‌లో(the Diet of Worms) లూథర్ పోపు అధికారాన్ని ధిక్కరించాడు మరియు చర్చి విధానం మరియు అభ్యాసాన్ని విమర్శిస్తూ తన రచనలను ప్రచురించాడు, అతనికి ప్రజాదరణ - మరియు ఖ్యాతి పెరిగింది. చర్చి మరియు పౌర అధికారులు, అతనిని యథాతథ స్థితికి ముప్పుగా గుర్తించి ప్రాంతీయ అధికారి, ఫ్రెడరిక్ III అతనిని వార్ట్‌బర్గ్‌లోని అతని కోటలో ఉంచాడు, అక్కడ లూథర్ కొత్త నిబంధనను జర్మన్ భాషలోనికి అనువదించి రాయడం కొనసాగించాడు.

## కాన్వెంట్ నుండి కాథరినా నిష్క్రమణ

లూథర్ చర్చి విధానంపై రాసిన అతని అనేక విమర్శలలో సన్యాసుల జీవితం ఉంది. ఇది అసహజమైనది మరియు బైబిల్ భోధకు విరుద్ధమని అతను పేర్కొన్నాడు. అయితే మఠాధిపతి వాటిని బయటకు రాకుండా చేయడానికి ప్రయత్నించి ఉండవచ్చు. లూథర్ విమర్శల గురించి కాథరినా మొదట ఎలా తెలుసుకొన్నదో తెలియదు, కానీ ఆమె 1523 నాటికి అతని సహాయం కోరుతూ నేరుగా అతనికి వ్రాసింది. ఆమె మరియు మారిన్‌థార్న్ లోని మరికొందరు సన్యాసినులు (వారి సంఖ్య ఎనిమిది లేదా పన్నెండు అని ఇవ్వబడింది) కాన్వెంట్ నుండి నిష్క్రమించాలని కోరుకుంటున్నారని తెలియజేస్తూ అతని సహాయం కోరింది. సన్యాసిని అపహరించడం లేదా సన్యాసి జీవితాన్ని విడిచిపెట్టడానికి ఆమెకు సహాయం చేయడం చట్టరీత్యా నేరం కాబట్టి ఇది చిన్న విషయం కాదు. 1285 నాటి శాసనం సన్యాసినులను వారి కాన్వెంట్‌ల నుండి తొలగించడాన్ని నేరంగా పరిగణించింది, దీని ఫలితంగా జైలు శిక్ష, కాన్వెంట్‌కు పరిహారం మరియు రాజుకు చెల్లింపు జరుగుతుంది. ఆ నేరం సన్యాసిని కాకుండా సన్యాసిని తొలగించే వ్యక్తి, ఆమె తొలగింపునకు సన్యాసిని సమ్మతించినా అంగీకరించకపోయినా బాధ్యత వహించాల్సి ఉంటుంది.

ఈ శాసనాన్ని నేరం జరిగిన ప్రాంతంలోని అధికారులు మాత్రమే అమలు చేయగలరు, అయితే, ఎవరైనా సన్యాసిని మరొక సంస్థానానికి తొలగించగలిగితే, దానిని అమలు చేయకూడదని ఎంచుకున్నట్లయితే, శిక్షను నివారించవచ్చు. లూథర్, డ్యూక్ జార్జ్ ఆధ్వర్యంలోని ప్రాంతంలోని సన్యాసినులను విడిపించి, ఫ్రెడరిక్ III చే నియంత్రించబడిన విట్టెన్‌బర్గ్‌కు తీసుకురావడానికి, లియోనార్డ్ కోప్ అనే మంచి గౌరవనీయమైన వ్యాపారిని ఏర్పాటు చేశాడు. కోప్ క్రమం తప్పకుండా చేపలను కాన్వెంట్‌కి డెలివరీ చేసేవాడు మరియు 1523 పునరుత్థానం (ఈస్టర్ ఈవ్) సందర్భంగా, కోప్ తన డెలివరీ చేసాడు మరియు సన్యాసినులను తన బండిలో దాచిపెట్టి వారిని గేట్‌ల గుండా బయటికి తీసుకు వెళ్లాడు.

కొత్తగా వచ్చిన సన్యాసినులు వివాహం చేసుకోవడానికి లేదా వారి కుటుంబాలకు తిరిగి వెళ్ళడానికి స్వేచ్ఛ కలిగి ఉంటారు. లూథర్ మొదట వారిని వారి తల్లిదండ్రుల వద్దకు తిరిగి పంపడానికి ప్రయత్నించాడు, కానీ వారి కుటుంబాలు వారిని చేర్చుకోవడానికి నిరాకరించారు. ఇంకా చాలా మందికి కుమార్తెను ఆదుకునే స్థోమత లేదు. వారికి భర్తలు దొరకడం కష్టం. స్త్రీలను వారి పూర్వపు ఇళ్లకు తిరిగి పంపించే అవకాశాన్ని పరిశీలించిన తర్వాత, లూథర్ వారికి స్వయంగా భర్తలను కనుగొనడం ప్రారంభించాడు. 1525 నాటికి, లూథర్ కాథరినా మినహా మిగతా సన్యాసినులకు గౌరవప్రదమైన వ్యక్తులను కనుగొన్నాడు.

## మార్టిన్ లూథర్‌తో కాథరినా వివాహం

లూథర్ స్నేహితులు కొందరు అతడు కాథరినాను వివాహం చేసుకోవాలని సూచించారు. మరియు చర్చిలోని ఇద్దరు మాజీ మతాధికారుల మధ్య




వివాహం యొక్క గౌరవప్రదమైన కొత్త విశ్వాసం కోసం ఒక ప్రకటన చేయాలని సూచించారు. లూథర్ బోధించిన వాటిని ఆచరించాలి మరియు వివాహం ఎలా పని చేస్తుందో ఇతరులకు ఉదాహరణగా

చూపాలి. లూథర్ తన తల్లిదండ్రులను చూడటానికి ఇంటికి వెళ్లేంత వరకు ఆ సూచనకు తీవ్రంగా స్పందించలేదు.

కాథరినా వాన్ బోరా మరియు మార్టిన్ లూథర్ 1525 జూన్ 13న ఒక చిన్న వేడుకలో వివాహం చేసుకున్నారు. ఫ్రెడరిక్ III సోదరుడు, సాక్సోనీ అధికారి జాన్ ద్వారా వారికి పూర్వ అగస్టినియన్ డార్మిటరీని (బ్లాక్ క్లోయిస్టర్ అని పిలవబడేది)నివసించడానికి ఇచ్చాడు. బ్లాక్ క్లోయిస్టర్ అనేది సారవంతమైన భూమి కలిగిన ప్రాంతంలో కట్టబడిన ఒక పెద్ద భవనం. దీనిని లూథర్ దంపతులు బస అవసరం ఉన్న ఎవరికైనా వెంటనే తెరిచి ఉంచేవారు.

## వివాహ జీవితం, పిల్లలు – టేబుల్ టాక్

"డాక్టర్ లూథర్", "ది లేడీ ఆఫ్ జుల్స్‌డోర్ఫ్" (వారి పొలం), "మై లార్డ్ కేటీ" మరియు "మై కేటీ" అని లూథర్ సంభోదించడం తన భార్య పట్ల ఉన్న ప్రేమ అతని ఉత్తరాలలో స్పష్టంగా కనిపిస్తుంది. కాథరినా తన భర్త ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ ఆమె పట్ల ఎలా శ్రద్ధ వహించాడో వివరించేది.

దేవుని సంరక్షణపై అతనికి అత్యంత విశ్వాసం ఉండేది. కాథరీనా ఇంటిని పోషించే పాత్రను తీసుకుంది. వారి ఆరుగురు పిల్లలు – హన్స్, ఎలిజబెత్ (చిన్నప్పుడే మరణించారు), మాగ్డలీనా (13 సంవత్సరాల వయస్సులో మరణించింది), మార్టిన్, పాల్ మరియు మార్గరెట్ – నలుగురు అనాథలను కాథరినా కుటుంబం దత్తత తీసుకున్నారు. మరియు తాత్కాలిక లేదా దీర్ఘకాలిక ఆశ్రయం కోరుతూ అదనంగా, లూథర్ స్నేహితులు, విద్యార్థులు మరియు అనేకులు వినడానికి వచ్చేవారు. వారి డిన్నర్ టేబుల్ చుట్టూ అనేకమందికి ఆహారం మరియు పానీయం అందించబడేది. విద్యార్థులకు వసతిగృహంగా ఇచ్చి సహాయపడేవారు. వివిధ సమయాల్లో ఇంటిలో దాదాపు 25 మంది వ్యక్తులు ఉండేవారు.

కాథరినా ఒక చిన్న పొలాన్ని చూసుకునేది, తోటను సాగు చేసింది, తాజా చేపల కోసం ఒక చేపల చెరువును సృష్టించింది, కోళ్లు మరియు బాతుల యార్డ్‌ను నిర్వహించింది మరియు ఆవులు మరియు పందులను పెంచేది. ఆమె అధిక నాణ్యతతో కూడుకున్న ఆహార పానీయాలను కూడా స్వంతగా తయారు చేసి వాటిని విక్రయించేది మరియు ఇంటి కోసం కూడా ఉపయోగించింది. ఇంకా, ఆమె ఎప్పుడూ అనారోగ్యంతో ఉండే లూథర్ ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ తీసుకునేది. అతను తరచుగా గౌట్, నిద్రలేమి, పిల్లికూతలు, మూలవ్యాధి, మలబద్ధకం, మైకము మరియు చెవులకు సంబంధించిన మొదలగు వ్యాధులతో బాధపడేవాడు. కాథరినా మూలికలు మరియు మసాజ్‌లో ప్రావీణ్యం కలిగినది. ఆమె తన భర్తకు పూర్తిగా మద్దతునిచ్చింది మరియు అతనిచే సమానంగా ఎంచబడేది. టేబుల్ టాక్ అని పిలువబడే సమావేశాలలో ఎల్లప్పుడూ హాజరవుతుండేది.

వారి వివాహ జీవితంలో, కాథరినాకు తన భర్త యొక్క ప్రాముఖ్యత గురించి బాగా తెలుసు. కానీ ఆమె మద్దతు అతని పనిని కొనసాగించడానికి ఆమె ఎలా సహాయపడిందో లూథర్ కు కూడా తెలుసు. అతని ప్రత్యర్థులు క్రమం తప్పకుండా ఎగతాళి చేసేవారు మరియు కాథరీనాను వ్యక్తిగతంగా మరియు వారి వివాహాన్ని సాధారణంగా కరపత్రాలలో ప్రచురించి అవమానించేవారు. లూథర్ ఆమెను సమర్థించడంలో చాలా గొప్ప తెలివితో మరియు అంతర్దృష్టితో ప్రతిస్పందించేవాడు. వారి సంతోషకరమైన వివాహం ఆ సమయంలో మరియు తరువాత అనేకమందికి ఆదర్శంగా మరియు ప్రేరణగా పనిచేసింది.

## ముగింపు

లూథర్ 1546 ఫిబ్రవరి 18న గుండె పోటుతో మరణించాడు. కాథరినా, తన సోదరుడి భార్య క్రిస్టినా వాన్ బోరాకు రాసిన లేఖలో తినడానికి, తాగడానికి లేక తాను పడుతున్న బాధను తెలియజేసింది. ఆర్థిక సమస్యలతో ఆమె నష్టపోయింది. లూథర్ వీలునామాలో ఆమెకు తన ఆస్తినంతా ఇచ్చాడు, కానీ దానిని సరిగ్గా అమలు చేయలేదు మరియు ఆమె వారసత్వం నిరాకరించబడింది. ఆమె దీనిని సరిదిద్దమని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నప్పుడు, లూథర్ అనుచరులకు మరియు పవిత్ర రోమన్ చక్రవర్తి చార్లెస్ V ఆధ్వర్యంలోని కాథలిక్ దళాలకు మధ్య ష్మల్కాల్డిక్ (Schmalkaldic War) యుద్ధం చెలరేగింది.

1547లో లూథరన్ ఓటమితో సంఘర్షణ ముగిసే వరకు ఆమె మాగ్డేబర్గ్‌కు పారిపోయింది, ఆపై విట్టెన్‌బర్గ్‌కు తిరిగి వచ్చింది. బ్లాక్ క్లోయిస్టర్ ధ్వంసం కాబడి, ఆమె భూములు పాడై పోయాయి మరియు

జంతువులన్నీచని పోయాయి. సాక్సోనీ అధికారి అయిన జాన్ ఫ్రెడరిక్ I యొక్క దాతృత్వం ద్వారా ఆమె అక్కడ మరల జీవించగలిగింది. 1552లో, విట్టెన్‌బర్గ్ ప్లేగు వ్యాధికి గురయ్యింది. కాథరినా టోర్గ్గావ్‌కు బయలుదేరింది, అక్కడ ఆమె తనకు నివాసాన్నిమరియు భద్రతను పొందగలదని ఆశించింది. ఆమె నగరం యొక్క గేట్ వెలుపల తన బండి నుండి పడిపోయింది, ఆమె తుంటి విరిగింది, ఆపై తెలియని వ్యాధి బారిన పడింది. ఆమె 53 సంవత్సరాల వయస్సులో డిసెంబర్ 20న మరణించింది.

ఆమె టోర్గ్గావ్‌లోని సెయింట్ మేరీస్ చర్చి యొక్క స్మశానవాటికలో ఖననం చేయబడింది. 20వ శతాబ్దంలో కాథరినా లూథర్‌కు సంబంధించిన విద్వాంస అధ్యయనాలు (Scholarly studies) ఆసక్తితో ప్రారంభమయ్యాయి. గత 100 సంవత్సరాలలో ఆమె రచనలు మంచి గుర్తింపు పొందడంతో ఆమె కీర్తి పెరిగింది. టోర్గ్గావ్ లో ఆమె మరణించిన ఇంటిని మ్యూజియంగా మర్చారు. ఆమె దృఢ విశ్వాసం కలిగిన మహిళగా కీర్తించబడింది. 2011 నుండి, టోర్గ్గావ్ కాథరినా పేరు మీద సామాజిక విషయాలలో అత్యుత్తమ విజయాలను సాధించిన మహిళలకై ఒక వార్షిక అవార్డును ఏర్పాటు చేసింది.

లూథర్ యొక్క "లార్డ్ కేటీ" అనేక రకాలుగా వర్ణించబడింది. ప్రొటెస్టంట్ ఉద్యమ ప్రథమ మహిళ, విట్టెన్‌బర్గ్ వేకువ చుక్క, వ్యాపారవేత్త, పని చేసే భార్యలకు రోల్ మోడల్, ఆదర్శ భార్య మరియు అనేకులకు తల్లి. కఠినమైన శ్రమలలో ఆమె చూపించిన బలమైన వ్యక్తిత్వం కావాలి అనేకులకు ఆదర్శం.

( పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల ఆధారంగా సేకరించబడి, అనువదించబడింది)

**రూత్ వినయ్,** గ్రాడ్యుయేట్, ప్రగతినగర్, హైదరాబాద్

\+ + + + + + + +




క్రీస్తు నందు ప్రియ సహోదర/సహోదరీలకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు. దేవుని మహా కృపను బట్టి **స్టేట్ మిషనరీ ట్రైనింగ్ కాన్ఫరెన్స్- 2022** మే 13 నుండి 17 వరకు జరిగింది. ఎన్నో ప్రతికూల పరిస్థితులున్నప్పటికీ, దేవుడు కాన్ఫరెన్స్‌ను నిర్వహించడానికి సహాయం చేశాడు.

బ్రదర్ యం.యన్. రవికుమార్ (డివోషన్స్), బ్రదర్స్ ఆర్. జె. ప్రకాష్, బ్రదర్ గాబ్రియేల్, స్టాఫ్ (ఎక్స్‌పోజిషన్స్), బ్రదర్స్ సందీప్, స్టాఫ్ (సర్వే), డా.జోసెఫ్ (మిషనరీ స్టూడెంట్), సాయి కుమార్, ఉత్తర ప్రదేశ్ (టెంట్‌మేకర్స్) సెషన్స్ తీసుకున్నారు. డెలిగేట్స్‌కు హాఫ్ డే ఫీల్డ్ విజిట్‌ను ఏర్పాటు చేశారు.

20 మంది విద్యార్థులు, ఇద్దరు గ్రాడ్యుయేట్ హెల్పర్స్ పాల్గొన్నారు. 7గురు విద్యార్థులు మిషనరీలుగా, 3గురు టెంట్ మేకర్స్/ఒకేషనల్ మిషనరీలుగా, ఒక్కరు పూర్తికాల సేవకు సమర్పించుకొన్నారు. 11 మంది స్థానిక పరిచర్యలో సహకరిస్తామని నిర్ణయం తీసుకొన్నారు.

దేవుడు ఆర్థిక అవసరాలను తీర్చి కాన్ఫరెన్స్ మంచిగా జరగడానికి కృప చూపించాడు.

**– బ్రదర్ చిట్టి బాబు,** సెక్రటరీ
మిషన్స్ డిపార్ట్‌మెంట్, యుఇయస్ఐ–టియస్

NEWS ALERTS




## ఐడీబీఐలో ఏదైనా బ్యాచిలర్ డిగ్రీతో 1544 పోస్టులు

ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న ఇండస్ట్రియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఐడీబీఐ)... అసిస్టెంట్ మేనేజర్, ఒప్పంద ప్రాతిపదికన ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు సంబంధించి ఒక ఏడాది వ్యవధి గల పీజీడీబీఎఫ్ కోర్సు పూర్తయ్యాక నియామకం ఖరారు చేస్తారు.

**మొత్తం పోస్టులు:** 1544

**పోస్టుల వివరాలు:** ఎగ్జిక్యూటివ్‌లు −1044, అసిస్టెంట్ మేనేజర్‌లు − 500.

**అర్హతలు:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

**వయసు:** ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 20−25 ఏళ్ల మధ్య ఉండాలి. అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు సంబంధించి 21−28 ఏళ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, ప్రీ రిక్రూట్‌మెంట్ మెడికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

**దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 03.06.2022

**దరఖాస్తులకు చివరి తేది:** 17.06.2022

**వెబ్‌సైట్:** https://www.idbibank.in




## సీడీఎఫ్‌డీ, హైదరాబాద్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్ పోస్టులు

హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్(సీడీఎఫ్‌డీ).. ప్రాజెక్ట్ స్టాఫ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం పోస్టుల సంఖ్య:** 06

**పోస్టుల వివరాలు:** టెక్నికల్ ఆఫీసర్–01, టెక్నికల్ అసిస్టెంట్–01, జూనియర్ మేనేజరియల్ అసిస్టెంట్–01, జూనియర్ అసిస్టెంట్–02, స్కిల్డ్ వర్క్ అసిస్టెంట్–01.

**అర్హత:** పోస్టుల్ని అనుసరించి పదో తరగతి, ఇంటర్మీడియట్, గ్రాడ్యుయేషన్, బీఎస్సీ/బీటెక్, ఎమ్మెస్సీ ఉత్తీర్ణులవ్వాలి. సంబంధిత పనిలో అనుభవంతోపాటు టైపింగ్ నైపుణ్యాలు, టెక్నికల్ స్కిల్స్ ఉండాలి.

**వయసు:** పోస్టుల్ని అనుసరించి 25 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి.

**జీతం:** పోస్టుల్ని అనుసరించి నెలకు రూ.30,789 నుంచి రూ.77,113 చెల్లిస్తారు.


**ఎంపిక విధానం:** పోస్టుల్ని అనుసరించి రాత పరీక్ష, ఇంటర్వ్యూ, స్కిల్ టెస్ట్/ప్రాక్టికల్ టెస్ట్/ట్రేడ్ టెస్ట్ ఆధారంగా ఎంపికచేస్తారు.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును సీడీఎఫ్‌డీ, ఇన్నర్ రింగ్ రోడ్, ఉప్పల్, హైదరాబాద్–500039 చిరునామకు పంపించాలి.

**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 30.06.2022

**దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరితేది:** 15.07.2022

**వెబ్‌సైట్:** http://www.cdfd.org.in




## కేంద్ర మంత్రిత్వ శాఖల్లో 161 ఉద్యోగాలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ).. వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం పోస్టుల సంఖ్య:** 161

**పోస్టుల వివరాలు:** డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు–03 (యునాని, సిద్ధ, హెూమియోపతి), అసిస్టెంట్ కీపర్–01, పోస్ట్ మాస్టర్–01, మినరల్ ఆఫీసర్లు (ఇంటెలిజెన్స్)–20, అసిస్టెంట్ షిప్పింగ్ మాస్టర్లు–02, సీనియర్ లెక్చరర్లు–03, వైస్ ప్రిన్సిపల్–131.

**అర్హత:** పోస్టుల్ని అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, మెడికల్ పీజీ డిగ్రీ(ఎండీ/ఎంఎస్/డీఎన్‌బీ) ఉత్తీర్ణులవ్వాలి. సంబంధిత పనిలో అనుభవం ఉండాలి.

**వయసు:** పోస్టుల్ని అనుసరించి 30 నుంచి 55ఏళ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక విధానం:** రిక్రూట్‌మెంట్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.

**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 16.06.2022

**వెబ్‌సైట్:** https://www.upsconline.nic.in/

# ప్రార్థనాంశాలు

## జూన్ 2022

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి – రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, అకౌంటెంట్: సహో.వై. ప్రసన్న కుమార్, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యస్‌కె. రహమతుల్లా, కేర్ టేకర్: సహో.సంజీవులు

### సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్ : సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్ : హైదరాబాద్ – సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి – సహో. జి. జోషి
స్టాఫ్:
హైదరాబాద్– సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ –సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి–సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ : వికారాబాద్ – సహో.బి.రామకృష్ణ

**సనత్‌నగర్:** జరిగిన వేలడిక్టరీ, నూతన కమిటీని బట్టి స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, ఔట్‌గోయింగ్ విద్యార్థులు జేమ్స్, మాధురి కొరకు ప్రార్థించండి.

**సైనిక్‌పురి:** ఇంతవరకు అందరికి దేవుని కాపుదల, భద్రతను బట్టి స్తుతించండి.

బ్రదర్ డేవిడ్ రవి స్టడీస్, పరీక్షలు, బ్రదర్ రాజు తల్లిదండ్రుల ఆరోగ్యం, సోదరి వివాహం, బ్రదర్ రాజు మరియు సిస్టర్ సుష్మ ఉద్యోగం, ఆరోగ్యం, ఆత్మీయ ఎదుగుదల, రెగ్యులర్ ప్రేయర్, క్వయిట్ టైం, పరిచర్యలో చక్కగా ఇన్వాల్వ్ కాగలుగునట్లు, దివ్య స్టడీస్, బ్రదర్ పవన్ స్టడీస్, ఆర్థిక అవసరాలు, ఆత్మీయ జీవితం కోసం ప్రార్థించండి.

**ఉస్మానియా యూనివర్శిటీ:** విద్యార్థినీ విద్యార్థులకు బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

పీజీ స్టూడెంట్స్ 3వ సెమిస్టర్ పరీక్షలు, వారి ఆరోగ్యం, ఆత్మీయ ఎదుగుదల, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల మరియు వారి కెరీర్ కొరకు ప్రార్థించండి.

**రామాంతపూర్:** దేవుని కాపుదల, భద్రతను బట్టి స్తుతించండి.

మే 25 నుండి జరిగే పాలిటెక్నిక్ విద్యార్థుల పరీక్షలు, జేడన్ 10వ తరగతి పరీక్షలు, చిన్న పిల్లలు నవీన్, అభి, అవిషా, లిన్సిల ఆరోగ్యం, విద్యార్థినీల ఇబియస్ ఆరంభం కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** ఇంతవరకు దేవుని కాపుదల, భద్రతను బట్టి, క్రమంగా ప్రార్థనలు జరుగుతున్నందుకు స్తుతించండి.

పరిచర్యలో ఇంతవరకు దేవుని సహాయం మరియు నడిపింపు, గ్రాడ్యుయేట్స్ అందరూ పరిచర్య పట్ల భారాన్ని కలిగియుండునట్లు, బిబియస్, ఇబియస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, విద్యార్థుల ఫాలోఅప్, ఇబియస్ ఆరంభం కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ ఉద్యోగాల నిమిత్తం ప్రార్థించండి.

**దిల్‌సుఖ్ నగర్:** యల్‌టికి హాజరైన 6గురు విద్యార్థులను బట్టి స్తుతించండి.

హాజరైన విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, బ్యాంక్ ఉద్యోగానికి సిద్ధపడుతున్న సిస్టర్ అనూష, డయాలసిస్ చేయించుకుంటున్న బ్రదర్ ప్రేమ్‌కుమార్ సోదరి జ్యోతి కొరకు, ఔట్‌గోయింగ్ విద్యార్థులు వంశీ, నవీన్, శ్రీకాంత్‌ల భవిష్యత్తు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కొరకు, కాలినొప్పితో బాధపడుతున్న బ్రదర్ సాయికుమార్ తల్లి నిమిత్తం ప్రార్థించండి.

**గచ్చిబౌలి:** దేవుని కాపుదల, భద్రతను బట్టి స్తుతించండి.

సెమిస్టర్ పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థుల కొరకు, విద్యార్థుల పరిచర్య నిమిత్తం ప్రార్థించండి.

**నాచారం:** దేవుని కాపుదల, భద్రతను బట్టి స్తుతించండి.

ఫిజికల్ గ్యాదరింగ్ అర్థవంతంగా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, లేడీ సింగిల్ గ్రాడ్యుయేట్స్ కొరకు, విద్యార్థినీల పరిచర్య నిమిత్తం ప్రార్థించండి.

**సన్‌సిటీ జోన్:** మోయినాబాద్, కాలిమందిర్, నార్సింగ్, ఇబ్రహీంబాగ్‌లలో ఫిజికల్‌గా జరుగుతున్న స్టూడెంట్స్ బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

6 వారాలు రేడియషన్ ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న విద్యార్థినీ నదియా కొరకు, బ్రదర్ సుబ్బారావు పి. హెచ్‌డి వర్క్, భవిష్యత్తు మరియు తండ్రి ఆరోగ్యం (పక్షవాతం) కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ అఖిల్, శాంత రాజ్, శ్రీకాంత్, నోయల్, ఆనందినిల వివాహాల నిమిత్తం ప్రార్థించండి.

**ఏయూ జోన్:** ఇసి ఫాలోఅప్, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, ఆన్‌లైన్ ప్రేయర్ సెల్స్, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, మనీషా పై చదువుల కొరకు ప్రార్థించండి.

**జీడిమెట్ల:** ఇంతవరకు దేవుని కాపుదల, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, ఇజీయఫ్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు, వచ్చే విద్యా సం॥రానికి ఇయు, ఇజీయఫ్ కమిటీ, పరిచర్య, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు నిమిత్తం ప్రార్థించండి.

**ఐడిపియల్:** అందరి కాపుదల, భద్రతను బట్టి, బైబిల్ స్టడీస్ మరియు ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు, ఆరోగ్యం, ఆత్మీయ జీవితం కొరకు ప్రార్థించండి.

**హైటెక్ సిటీ:** విద్యార్థి, విద్యార్థినీలకు ఇబియస్ ఆరంభం, సిస్టర్ వినీల వివాహం, ఇజియఫ్‌కు చేర్చబడిన బ్రదర్స్ ప్రదీప్, ప్రశాంత్, సురేష్ బాబులను బట్టి స్తుతించండి.

రెగ్యులర్‌గా ఇయు, ఇజియఫ్ జరగడానికి, అందరూ క్రమంగా హాజరవడానికి, సిస్టర్ శాంతి వివాహంలో దేవుని నడిపింపు, షారోన్ కుటుంబ రక్షణ, వివాహం, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, పరీక్షలు, కెరీర్, బ్రదర్ హరి కేశవ సోదరి వివాహం, శ్రీకాంత్ సోదరుడు వంశీ అబుదాబి ప్రయాణం, ఇజియఫ్ సభ్యులకు, వారి పిల్లలకు దేవుని కాపుదల, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సిస్టర్స్ స్వప్న, త్రివేణి, బ్రదర్స్ శ్రీకాంత్, నాగయ్య, దేవయ్య, దనకర్, హరి కేశవ, సురేష్, ప్రశాంత్, ప్రదీప్‌ల వివాహాలు, ఉద్యోగాల కొరకు ప్రార్థించండి

**ఎల్‌బినగర్:** ఎస్సీ, కామినేని గార్ల్స్ హాస్టల్స్‌లో కాంటాక్ట్స్, పరిచర్యకు ద్వారాలు తెరువబడిన దానిని బట్టి స్తుతించండి.

పరిచర్య బలపరబడునట్లు, విద్యార్థులు, గ్రాడ్యుయేట్ల చొరవ, నూతన ఇయు, ఇజియఫ్ కమిటీల ఏర్పాటు నిమిత్తం ప్రార్థించండి.

**ఘట్‌కేసర్:** అందరికి దేవుని కాపుదల, క్రమంగా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, చదువు, బైబిల్ స్టడీస్ చక్కగా జరుగునట్లు, ఇయు, ఇజియఫ్ మెంబర్స్ క్రమంగా క్వయిట్ టైం కలిగియుండునట్లు, బ్రదర్ స్వామి మరియు సిస్టర్ లలితకు సంతానం కొరకు, నూతన కమిటీ ఏర్పాటు నిమిత్తం ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. బి. విజయ్ కుమార్
మెదక్ – సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్:
సంగారెడ్డి – సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
కామారెడ్డి–సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి

**పఠాన్‌చెరు:** బ్రదర్ అనిల్ వివాహం నిశ్చయమైనందుకు, బ్రదర్ పరమానందం నూతన గృహప్రవేశం, ఆర్‌సి పురంలో ఇబియస్ ఆరంభమైనందుకు స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు, ఇయు మరియు ఇజియఫ్ బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, ఆర్‌సి పురంలో ఇబియస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** ఉదయం, సాయంత్రం వేళలో క్రమంగా జరుగుతున్న స్త్రీల ప్రార్థన కూడికలు, విద్యార్థినీలకు మిని డిటి మంచిగా జరిగినందుకు, అక్షియా గ్రేస్‌కు అడినాయిడ్ సర్జరీ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

స్టాఫ్ శ్రీనివాస్ కుటుంబ ఆరోగ్యం, పరిచర్య, ప్రయాణాల కొరకు, యంపిసిలు, బిబియస్‌లు క్రమంగా జరుగునట్లు, సిస్టర్ వినోద నాగిరెడ్డి కుటుంబానికి సంతానం, ఉద్యోగం పర్మినెంట్ అగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ నిమిత్తం ప్రార్థించండి.

**జహీరాబాద్:** దేవుని కాపుదల, భద్రత, ఇజియఫ్,

బిబియస్‌లు క్రమంగా జరుగుతున్నందుకు, ఎస్ఎంటిసికి హాజరైన విద్యార్థులు, ఫెలోషిప్ రిట్రీట్ మంచిగా జరిగినందుకు, డిటికి హాజరైన విద్యార్థినీలను బట్టి స్తుతించండి.

ఈ సం॥ పరిచర్యలో దేవుని సహాయం, నూతన కమిటీ, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ, రాజోలులో బిబియస్ ఆరంభం, జహీరాబాద్‌లో ఎస్సీ, బిసి హాస్టల్స్‌లో నూతన కాంటాక్ట్స్, దిలీప్ ఆత్మీయ ఎదుగుదల మరియు పరిచర్యలో చొరవ, సిస్టర్ సునంద ఉద్యోగం, వివాహం నిశ్చయమగునట్లు, సిస్టర్ దీపిక రక్షణ, బ్రదర్ దినకర్ పోలీస్ ఉద్యోగమునకు సిద్ధపాటు, బ్రదర్ రాజేష్ పరిచర్యలో పాల్గొనునట్లు మరియు వివాహం కొరకు, బ్రదర్ లక్ష్మణ్ ఈసెట్ పరీక్షకు సిద్ధపాటు, గోపి ఆత్మీయ ఎదుగుదల. కుటుంబ రక్షణ, బ్రదర్ సదానంద్ ఉద్యోగ సమస్య తీరునట్లు, తల్లికి బీపీ కంట్రోల్, గ్రాడ్యుయేట్స్ ఉద్యోగం, పరిచర్య, కుటుంబమును బ్యాలెన్స్ చేసుకొనునట్లు ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఖమ్మం – సహో.సుధాకర్
వరంగల్ – సహో.టి.నాగరాజ్
స్టాఫ్:
వరంగల్ – సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: ఖమ్మం – సహో.పి.నాగేశ్వరరావు

**మధిర:** చక్కగా జరిగిన ఎల్‌టి క్యాంపును బట్టి స్తుతించండి.

నూతన గ్రాడ్యుయేట్ ఫ్యామిలీ పరిచర్యకు చేర్చబడులాగున, సిస్టర్ జాన్సీ ఉద్యోగం, బ్రదర్ ప్రసన్న ప్రొబేషన్ డిక్లేర్ అవునట్లు ప్రార్థించండి.

**బోనకల్:** సిస్టర్ అక్సా సుఖ ప్రసవాన్ని బట్టి స్తుతించండి

నూతన కాంటాక్ట్స్, ఇయు, ఇజియఫ్, సిస్టర్ అక్సా (సిజేరియన్) త్వరగా కోలుకొనునట్లు, బ్రదర్స్ తిమోతి, రామారావులకు ఉద్యోగం, బోనకల్ కాంటాక్ట్ సెంటర్ నిమిత్తం ప్రార్థించండి.

**అశ్వరావుపేట:** ఇప్పటి వరకు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

నూతన గ్రాడ్యుయేట్స్ చేర్చబడుటకు, బైబిల్ స్టడీస్ మరల ప్రారంభించబడులాగున ప్రార్థించండి.

**కల్లూరు:** డిటి క్యాంపుకు హాజరైన వారిని బట్టి స్తుతించండి.

నూతన గ్రాడ్యుయేట్ ఫ్యామిలి కొరకు, బైబిల్ స్టడిస్ క్రమంగా జరుగులాగున ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
స్టాఫ్:
కోదాడ – సహో.సి.హెచ్. ప్రభాకర్
మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: నల్గొండ – సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి

**నల్గొండ:** బ్రదర్ మల్లేష్ మరియు సిస్టర్ సంధ్యల కుటుంబానికి దేవుడనుగ్రహించిన బాబును బట్టి స్తుతించండి.

యంజియూ విద్యార్థినీల పరిచర్య, విద్యార్థుల పరీక్షలు, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ కొరకు ప్రార్థించండి.

**హుజూర్‌నగర్:** విద్యార్థులకు, గ్రాడ్యుయేట్ కుటుంబాలకు దేవుని కాపుదల, విద్యార్థులకు పరీక్షలలో దేవుడు చూపిన కృపను బట్టి స్తుతించండి.

యల్‌టి క్యాంపుకు హాజరైన విద్యార్థులు నేర్చుకున్న విషయాలను పాటించులాగున, రెగ్యులర్ ప్రేయర్ వాక్స్, బాలుర బైబిల్ స్టడీస్ కొరకు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్ రావ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ – సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)
కరీంనగర్ – సహో.డి.రాము
స్టాఫ్:
కరీంనగర్ – సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ :ఆదిలాబాద్ – సహో. సి.రఘుపతి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ : మంచిర్యాల – సహో. కె.కిరణ్ కుమార్

**జేఏన్‌టీయూ మంథని:** దేవుడు పరిచర్యకు ఒక రూమ్ అనుగ్రహించినందుకు, పరిచర్యలో ఇంతవరకు దేవుని నడిపింపును బట్టి స్తుతించండి.

కాలేజికి దగ్గరలో ఉన్న సిఎస్ఐ చర్చిలో యవ్వనస్థుల కొరకు పరిచర్య పట్ల భారం కలిగిన పాస్టర్ వచ్చునట్లు, విద్యార్థులు దేవునితో వ్యక్తిగత సంబంధం కలిగియుండునట్లు ప్రార్థించండి.

**జేఏన్‌టీయూ కొండగట్టు:** ఇంతవరకు పరిచర్యలో దేవుని నడిపింపు, పాస్టర్ అబ్రహాం గారి కూతురు వివాహాన్ని బట్టి స్తుతించండి.

మొదటి సం॥ విద్యార్థుల పరీక్షలు, ఫైనల్ ఇయర్ విద్యార్థుల ప్రాజెక్ట్స్, పరీక్షల సిద్ధపాటు, రెగ్యులర్ ప్రేయర్స్, కాలేజిలో బైబిల్ స్టడీస్ మంచి జరుగునట్లు

మరియు విద్యార్థులందరూ క్రమంగా హాజరగునట్లు ప్రార్థించండి.

**కరీంనగర్:** బైబిల్ స్టడీస్, ఉదయకాల ప్రార్థనలు క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

విద్యార్థులు, కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధపడుతున్న వారి కొరకు, పరిచర్యలో విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ చొరవ, ఇజియఫ్ కమిటీ కొరకు ప్రార్థించండి.

**గోదావరిఖని:** సిస్టర్ షారోన్‌కు దేవుడనుగ్రహించిన పాపను బట్టి, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

ఫాలోఅప్‌కు హాజరైన విద్యార్థుల పరీక్షలు, కాలేజిలలో విద్యార్థి పరిచర్య స్థిరపరచబడునట్లు ప్రార్థించండి.

**హుస్నాబాద్:** ఇంతవరకు జరిగిన పరిచర్య, వేలడిక్టరీ, క్రమంగా జరుగుతున్న బిబియస్, ఇబియస్‌లను బట్టి స్తుతించండి.

నూతన కమిటీ ఏర్పాటు, యంపిసిలు క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**పెద్దపల్లి:** ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు, ఉదయకాల ప్రార్థనలను బట్టి స్తుతించండి.

స్థానిక కాంటాక్ట్స్, సిస్టర్ దివ్య నాగరాజు ఆరోగ్యం, సిస్టర్ కళావతి ఉద్యోగం మరియు కెరీర్, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ, ట్రాన్స్‌ఫర్స్ కొరకు ప్రార్థించండి.

**కాటారం:** జరిగిన వేలడిక్టరీ, ఇంతవరకు దేవుని కాపుదల మరియు భద్రతను బట్టి స్తుతించండి.

కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధపడుతున్న బ్రదర్స్ అశోక్ మరియు రాకేష్, టెట్‌కు సిద్ధపడుతున్న సిస్టర్స్ సంధ్య, సుహాన, సాహస, బ్రదర్స్ శివ, అభిషేక్, ఇంటర్ పరీక్షలు రాస్తున్న సంజీవని, రవళి, అందరికి ఆరోగ్యం మరియు మంచి ఫలితాల కొరకు ప్రార్థించండి.

**మెట్‌పల్లి:** ఇంతవరకు దేవుని నమ్మకత్వం, కాపుదల, పరిచర్యలో దేవుని నడిపింపును బట్టి స్తుతించండి.

వచ్చే విద్యా సం॥ పరిచర్య, ఓపెన్ హోమ్స్, ఇబియస్ ఆరంభానికి నూతన కాంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి.

**జగిత్యాల:** ఇయు ఏర్పాటును బట్టి స్తుతించండి.

క్రమంగా మరియు అర్థవంతంగా ప్రార్థనలు జరుగునట్లు ప్రార్థించండి.

"ప్రతిదీ నీపై ఆధారపడినట్లుగా పని చేయి. అంతా దేవునిపై ఆధారపడినట్లుగా ప్రార్థించు."

– సెయింట్ ఇగ్నేషియస్ లయోలా




### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

**జూలై నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు జూన్ 15వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు** editorvv2018@gmail.com **కు పంపించగలరు.**



కథానిక

# ఈ కథకు పేరెందుకు?



– చేగూడి శ్యామలా కృపారావ్

'స్విఫ్ట్ డిజైర్' కొనడంతో తన డిజైర్ తీరింది అనిల్‌కు. కారు కొన్నప్పటి నుండి ప్రతి చిన్న పనికి కారే తీస్తున్నాడు. అలానే చాలా చిన్న పనికి, ప్రస్తుతానికి అవసరం అంతగా లేనిపనికి కారు తీసుకొని బయలుదేరాడు. ఏసి ఆన్‌చేసి, తనకెంతో ఇష్టమైన క్రిస్‌టామ్‌లీన్ వర్షిప్ సాంగ్స్ వింటూ చాలా ఎంజాయ్ చేస్తూన్నాడు. సిగ్నల్ పడడంతో తన ప్రయాణానికి అంతరాయం కలిగింది కాని ఎంజాయ్‌మెంట్‌కు కాదు.

> “ తను స్టూడెంట్‌గా ఉన్నప్పుడు ఇజియఫ్ గ్రాడ్యుయేట్స్‌గా ఉన్న ఎంతో మంది అక్కలు, అన్నలు వాళ్ళ సహాయం, సహకారం, ప్రోత్సాహం తనను ఇంతటి వాన్ని చేశాయి.

ఆ టైం చాలు అక్కడ చిన్న చిన్న బొమ్మలు అమ్ముతూ వ్యాపారం చేసేవారికి, బిక్షం అడిగే వారికి, గజిబిజిగా ఆగిన వాహనాలు దాటుకుంటూ తమ వస్తువులు కొనమని ప్రాధేయపడి అడుగుతున్నారు వారు. చాలా కాస్ట్లీ వాహనాల్లో ఉంటూ కూడా ఆ ఆట వస్తువులు కొనడానికి 'బార్గైయినింగ్' చేస్తున్నారు కొందరు. ఒక వృద్ధురాలు సరిగ్గా అనిల్ ఉన్న కారు దగ్గరికి వచ్చి కారు గ్లాస్‌ను తన వేళ్ళతో కొడుతూ... రెండు రోజుల నుండి ఆహారం లేక ఆకలితో అలమటిస్తున్నా... ధర్మం చెయ్యండి సారూ అంటూ ఎంతో దీనంగా అడుగుతూ ఉంది. కారు గ్లాస్ సౌండ్ రావడంతో ఆమె వైపు చూశాడు అనిల్. ఆమె కళ్ళల్లో ఆనందం రెండు చేతులెత్తి దండం పెట్టింది. గ్రీన్ సిగ్నల్ పడడంతో అప్రయత్నంగానే ముందుకు పోనిచ్చాడు కారుని. ఈ దేశంలో అడుక్కోవడం ఒక ప్రొఫెషన్. కారు ఆగిన చోటెల్లా ఇలా అడుక్కుంటూ డిస్టర్బ్ చేసే రోజులు ఎప్పుడు పోతాయో? ఏమో? అనుకున్నాడు. కానీ ఆ వృద్ధురాలి 'దీనమైన ఆ కంటి చూపును' తప్పించుకోలేకపోయాడు.

తను స్టూడెంట్‌గా ఉన్నప్పుడు ఇజియఫ్ గ్రాడ్యుయేట్స్‌గా ఉన్న ఎంతో మంది అక్కలు, అన్నలు వాళ్ళ సహాయం, సహకారం, ప్రోత్సాహం తనను ఇంతటి వాన్ని చేశాయి. తన తల్లిదండ్రులు చదువుకోకపోయినా, తమకున్న కాస్తో, కూస్తో పొలాన్ని అమ్మి పట్నంలో చదువుకోవడానికి పంపారు.

తన పూర్తి చదువులకు అదెంత మాత్రం సరిపోలేదు. ఇయుతో పరిచయమయ్యాక అన్నలు, అక్కలు అన్ని విధాలుగా సాయం చేశారు. తను మంచి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉద్యోగం సంపాదించాడు. తల్లిదండ్రులకు ఆసరాగా ఉంటూ ఎంతో హుందాగా, ఆనందంగా జీవిస్తున్నాడు. చిన్నతనం నుండి అందరి మీద ఆధారపడి బ్రతికాడు. ఇంకా ఎవరిపై ఆధారపడకుండా జీవించాలి, అందుకోసం కష్టపడి చదివి మంచి ఉద్యోగం సంపాదించాలి అనే లక్ష్యాన్ని సాధించాడు గాని తను కనికరింపబడినట్లు ఇతరులకు కనికరం చూపాలనే సత్యాన్ని మర్చిపోయాడు.

ఆ వృద్ధురాలి దయనీయమైన కళ్ళు అనిల్‌ను ఇంకా వెంటాడుతున్నట్లు అన్పించాయి. మర్చిపోలేక పోతున్నాడు. పోయిన ఆదివారం చర్చిలో విన్న వాక్యం గుర్తుకొచ్చింది. లూకా 10:25లోని ఉపమానం మంచి ధర్మశాస్త్ర ఉపదేశకుడైన ఆ వ్యక్తికి, తన పొరుగు వాడెవడో తెలియలేదు. మంచి సమరయుని కథతో యేసు క్రీస్తు పూసగుచ్చినట్లు వివరించాడు పొరుగు వాని గురించి.పాపం వల్లగాని, దు:ఖం వల్ల గాని బాధల్లో ఉన్న వారి పట్ల ఎవరు దయ జాలి కలిగి ఉంటారో వారే కనికరం గలవారు. అలా బాధపడే వారిని యేసు క్రీస్తు ద్వారా దేవుని కృపకు, ఆయన సహాయానికి తీసుకు వచ్చి వారి బాధను తగ్గించాలని, కనికరం గలవారు మన:పూర్వకంగా కోరుకుంటారు. ఇతరులకు 'కనికరం' చూపడం ద్వారానే కనికరం పొందుతారు.

దేవుని ద్వారా కనికరాన్ని, దేవుని బిడ్డల ద్వారా దయను పొంది తను ఇంతటివాడయ్యాడు. కాని తన హృదయంలో 'కనికరానికి' చోటు లేకపోయిందని మనసు చివుక్కుమంది.

*నేను ఆకలిగొనగా... నాకు భోజనం పెట్టలేదు*
*నేను దప్పిగొనగా... దాహమునకు ఇవ్వలేదు*

అన్న యేసు మాటలు గుర్తుకు వచ్చి భయంతో వణికిపోయాడు.

**చేగూడి శ్యామలా కృపారావ్,** టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి. జోన్

# సాక్ష్యం



**నా గురించి...**

నా పేరు యస్ శాంతి. మాది రాజీనగర్ గ్రామం, ములకలపల్లి (మం), బద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ. నేను హిందూ కుటుంబంలో జన్మించాను, నేను పుట్టిన సంవత్సరానికే మా అమ్మ చనిపోయింది. నాకు ఒక అక్క ఉన్నది. మా ఇంటిలో నేను ఒక్క దానినే యేసు ప్రభువును నమ్ముకున్నాను. మా నాన్న రెండవ పెళ్ళి చేసుకోవడం వలన నన్ను మా అమ్మమ్మ గారు పోషించారు. మా అమ్మమ్మ రెగ్యులర్‌గా చర్చికి వెళ్తూ వుండేది. మా అమ్మమ్మతో పాటు నేను కూడా చర్చికి వెళ్ళే దానిని. రెండవ తరగతి నుండే హాస్టల్‌లో ఉండి చదువుకున్నాను. అలాగే హాస్టల్‌లో ఉంటూ బి.టెక్ వరకు చదువుకున్నాను.

**రక్షణ**

2011 సం॥లో మా బావగారి (బ్రదర్ రవి) కుటుంబంతో కలసి పాల్వంచలో జరిగిన స్పైకాన్‌కు హాజరైయ్యాను. ఆ స్పైకాన్ నన్ను ఎంతగానో ఆకట్టుకున్నది. అక్కవాళ్ళు చూపించే దేవుని ప్రేమకు చాలా ఆశ్చర్య పోయాను. నా జీవితంలో చిన్నప్పటి నుండి తల్లిదండ్రుల ప్రేమకు చాలా దూరమయ్యాను, అలాంటి ప్రేమనే నేను అక్కవాళ్ళలో చూడడం మరియు అనుభవించాను. నాకు ఎవరూ లేరని చాలా రాత్రులు హాస్టల్‌లో ఉన్నప్పుడు చాలా ఏడ్చేదానిని, చనిపోతే బాగుండని ఆలోచించే దానిని. జీవితం మీద విసుగు చెందేదానిని. ఆ స్పైకాన్ తరువాత నా జీవితం మారిపోయింది. ఇయు పరిచర్య పట్ల నాకు చాలా ఇష్టం కలిగింది. చాలామంది స్టూడెంట్స్‌కు ఈ పరిచర్యను పరిచయం చేయాలని అనుకున్నాను.

స్పైకాన్ తరువాత నేను ఎల్‌టి క్యాంపుకు హాజరైయ్యాను. ఆ ఎల్‌టి క్యాంపులోనే నేను మారుమనస్సు పొందాను. యెషయా 53:1-12 వచనాల ద్వారా దేవుడు నాతో మాట్లాడాడు. నా కొరకు దేవుడు చేసిన త్యాగం ఎంతో విలువైనదని నాతో మాట్లాడాడు. ఆ సమయంలోనే నా జీవితమును ప్రభువుకు అప్పగించుకున్నాను. యేసు ప్రభువును నా స్వంత రక్షకునిగా అంగీకరించాను.

మా అమ్మమ్మ దగ్గర పెరగడం వలన ఒంటరితనం, ఇతరులతో ఎలా మాట్లాడాలో, ఎలా ఉండాలో తెలిసేది కాదు. నాకు మా నాన్న మీద చాలా కోపం వచ్చేది, అసహ్యం ఉండేది. నా పేరు శాంతి అయినప్పటికి నాలో ఎప్పుడూ అశాంతియే ఉండేది. దేవుడిని ఎప్పుడైతే తెలుసుకున్నానో, ప్రభువు నా పేరుకు తగిన జీవితాన్ని ఇచ్చాడు.

**యుఇయస్ఐ పరిచర్యతో నా అనుభవం**

నేను గ్రాడ్యుయేట్‌గానే అన్ని క్యాంపులకు హాజరైయ్యాను. స్టూడెంట్స్‌తో కలిసి కూర్చొని నేర్చుకోవడానికి దేవుడు సహాయం చేశాడు. నేను బైబిల్ ఎక్కువగా చదివేదానిని. అలాగ ఆత్మీయంగా ఎదుగుతూ వచ్చాను. ఎల్‌టి క్యాంపు తరువాత 6,7, 8 తరగతులు చదివే వారికి వాక్యం చెప్పేదానిని. చాలామంది దేవుని తెలుసుకున్నారు. ఆవిధంగా కొంత మందిని ప్రభువు కొరకు సంపాదించాను. ప్రభువు పని నా జీవితంలో మొదలైంది. ఇయు పరిచర్య వలన మా సంఘంలో కూడా నేను వాడబడ్డాను.

నేను అశ్వారావుపేట ఏజిబిఎస్సీ కాలేజ్‌కు ప్రతి శనివారం బైబిల్ స్టడీస్‌కు మరియు మంగళవారం ఇజియఫ్‌కు వెళ్ళే దానిని.

నేను ఉండే ప్రాంతానికి ఆశ్వరావుపేట 10 కి.మీ ఉంటుంది. ప్రతివారం రాత్రి వెళ్ళి ఉదయం రావడం వలన నన్ను చాల మంది నా గురించి తప్పుగా అనుకోవడం, నన్ను వేరేలా చూస్తుండే వాళ్ళు. దేవుని కొరకు నిందను అనుభవించడం గొప్ప భాగ్యమని ఎంచుకున్నాను. ఆ సమయంలో దేవుని వాక్యం, సహవాసం వలన నాకు ఆదరణ కలిగింది .

**వివాహం**

2014 సం॥లో నేను కడప యస్‌యంటిసికి హాజరైయ్యాను. ఆ క్యాంపులో దేవుడు తన పని కొరకు నన్ను పిలిచాడు. యెషయా 6వ అధ్యాయం ద్వారా మాట్లాడాతే కాని నేను దేవుని పిలుపుకి స్పందించలేదు. చాలా సం॥రాలు వాయిదా వేసాను. ఎంతో నష్టపోయాను. నేను చిన్నప్పటి నుండి చాలా కష్టాలు పడడం, ఆర్థికంగా చాలా ఇబ్బంది పడడం వలన ముందు ఒక మంచి ఉద్యోగం చేయాలి, మంచిగా స్థిరపడాలి, నాలాగ ఇబ్బంది పడిన వాళ్ళకు సహాయం చేయాలని ఉండేది. మరో కారణం మా కుటుంబంలోనే కాదు మా ఊర్లో కూడా దేవుని నమ్ముకున్న వారు ఎవరు లేరు. నేను చర్చికి వెళ్తుంటే నన్ను వింతగా చూసేవారు. ఇంత చదువుకుని నేను దేవుని సేవ చేస్తే అందరు ఎగతాలి చేస్తారని భయపడేదాన్ని. ఇలా అనేకమైన ఆలోచనలతో కొన్ని సంవత్సరాలు నాలో నేనే మధనపడ్డాను. కొంత మంది గ్రాడ్యుయేట్స్ ఫుల్ టైం కాల్ గురించి అడిగితే నాకు పిలుపు లేదని చెప్పేదాన్ని.

నాకు వివాహం అలస్యమవ్వడంతో అసలు వివాహం అవుతుందా అవ్వదా అని చాలా మంది అనుకునే వాళ్ళు. ముఖానే అనేవాళ్ళు. నాకు కూడా వాళ్ళకు వచ్చిన ఆలోచనలే వచ్చేవి, కాని దేవుని కార్యాలు మనకు కొన్ని సార్లు అర్థంకావు. నా వివాహం గురించి రాజేష్ అన్న వాళ్ళ కుటుంబం ఎప్పటినుంచో ప్రార్థనా చేస్తుండే వాళ్ళు. నాకు వివాహం ఆలస్యం అవుతుంటే నాలో ప్రార్థనా జీవితం తగ్గిపోయింది. లాక్‌డౌన్‌లో ఐదు మంది కలిసి కేవలం వివాహాల గురించి మాత్రమే ఫోన్ ద్వారా కలిసి ప్రార్థించే వాళ్ళం. నా గత జీవితాన్ని చూచి నా భవిష్యత్తు గురించి భయపడేదానిని. అదే సమయంలో రాజేష్ అన్న ఒక మ్యారేజ్ ప్రపోజల్ పంపించారు. ఆ ప్రపోజల్‌ను చూచినప్పుడు నాకు చాల భయం వేసింది. కాని, దేవుడు (యెషయా 54:11-17) వచనల ద్వారా నాతో మాట్లాడాడు. ఆ వచనాలలో నా జీవితమే కనిపించింది.

నేను వివాహం గురించి ప్రార్థించేటప్పుడు దేవుడు నాతో వివాహం గురించి మరియు ఫుల్ టైం గురించి (కీర్తన 45:10, లూకా 12:47, 48, ఫిలిప్పీ 3:14) దేవుడు మట్లాడినప్పుడు నాకు చాలా భయాలు ఉన్నప్పటికి దేవుని మాటకు విధేయత చూపించాను.

ఆవిధంగా ఆగష్టు 30, 2021న సహో. నాగరాజుతో నా వివాహం జరిగింది. వివాహ సమయంలో కూడా నా కుటుంబం నుండి చాలా వ్యతిరేకత వచ్చింది, నన్ను చాలా బాధపెట్టారు. నాకు అసలు వివాహం వద్దు అనుకున్నాను. కాని పాల్వంచ గ్రాడ్యుయేట్స్ నాకు చాలా సపోర్ట్‌గా ఉన్నారు. ఆర్థికంగా కూడా చాలా సహాయం చేశారు. వాళ్ళ సహాయాన్ని ఎప్పుడు మరచిపోను.

**కుటుంబంగా పరిచర్య**

ఎగ్జిక్యూటివ్ కమిటీ వారు మమ్ములను స్టాఫ్ ఫ్యామిలీగా కామారెడ్డి బేస్‌గా నిజామాబాదు జిల్లాకు పంపించారు. ఇక్కడి గ్రాడ్యుయేట్స్ ప్రొత్సాహం, తోడ్పాటుతో మంచిగా పరిచర్య చేయగలుగుతున్నాం. కోవిడ్ సమయంలో కూడా మమ్ములను వాళ్ళ ఇంట్లో ఉంచుకొని మేము పూర్తిగా కోలుకొనే వరకు ఎంతో సహాయం చేసారు.

ఒంటరైన నన్ను దేవుడు ఇంత పెద్ద కుటుంబంలో ఒక సభ్యురాలిగా చేశాడు. ఇంత చేసిన దేవునికి నా జీవితాన్ని విద్యార్థి పరిచర్యకే అంకితం చేస్తాను. నా ప్రతి అవసరం తీర్చడానికి దేవుడు చాలా మందిని వాడుకున్నాడు. వాళ్ళందరికి నా నిండు వందనాలు. అలాగే మా కుటుంబం రక్షణ, పరిచర్య కొరకు ప్రార్థించండి.

**యస్ శాంతి,** స్టాఫ్, కామారెడ్డి



జరభద్రం

# సింపుల్ లైఫ్

**– బి.క్రాంతి కుమార్**

**రో**జు లాగానే శంకరన్న తన మౌన ధ్యాన సమయాన్ని ముగించుకొని తన సొంత ఇంటిలో ఉన్న బాల్కనిలో కూర్చుని న్యూస్ పేపర్ చదవడం మొదలు పెట్టాడు. అందులోని 99 ఎకర్స్.కామ్ వాళ్ళ వ్యాపార ప్రకటన "గూడుకోసం గువ్వకున్న శ్రద్ధ మనిషికి ఎందుకు లేదు" అనే శీర్షిక ఎంతో ఆకర్షించింది... వెంటనే శంకరన్న మనసులో ఏదో తెలియని గుబులు గుండెను లుంగలు చుట్టేసుకుంది. నాకు కూడా దానిలో ఒక ప్లాట్ ఉంటే ఎంత బాగుండు తర్వాత వచ్చే సంతానానికి ఉపయోగపడుతుందనే ఆలోచనలో మునిగిపోయాడు. ఇది ఇలా ఉంటే...

లావణ్యకి పెళ్లి అయ్యి సంవత్సరం కూడా కాలేదు, ఈ కరోనా వలన తలక్రిందులైన వ్యాపారాలు, ఊడిపోయిన ఉద్యోగాలు, కోతపడిన జీతాలు, అస్థవ్యస్థమైన ఆర్థిక పరిస్థితులు త్వరలోనే మళ్లీ సాధారాణ స్థితికి వచ్చేయవచ్చు అనే ఆశతో అందరు బ్రతికేస్తుంటే లావణ్య మనసు ప్రక్క ఇంటితో పోటీ పడి అశాంతిని, గలిబిలిని తన మనస్సులోనికి తెచ్చుకుంది. మరోవైపు...

రోహిత్ మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి. క్యాంపస్ ప్లేస్ మెంట్‌లో మంచి బహుళ జాతి సంస్థలో ఉద్యోగం దొరికింది... కాని తనకున్న "వరెస్ట్ కండిషన్" ను తన ప్రక్క వాళ్ళకున్న "ది బెస్ట్ కండిషన్" తో సరిపోల్చుకోవడం ప్రారంభించాడు. ఫలితంగా మానసిక ప్రశాంతత కోల్పోవడం, మెల్లగా విశ్వాసం నుండి వైదొలగడం తన జీవన శైలి అయ్యింది.

“

**ప్రభువు ఏదైనా ప్రమాణాన్ని ఎంచుకోవచ్చు కాని ఆయన సింపుల్‌గా జీవించడాన్ని ఎంచుకున్నాడు.**

ఇది నిజమే! 21వ శతాబ్దంలో జీవితం అన్ని రకాల బాహ్య మరియు అంతర్గత సంక్లిష్ట పరిస్థితుల్లో పడిపోయింది... అది ఏదైనసరే ఆర్థిక, భావోద్వేగ మరియు ప్రవర్తన పరమైనవి... ఇవి అన్ని మన జీవితాల్లో నుండి “సింపిల్ లైఫ్”ని దొంగిలిస్తున్నాయి. లోతైన విషాదం ఏమిటంటే ఈ రోజు ప్రపంచాన్ని శాసిస్తున్న సైద్ధాంతిక నిర్మాణ శైలి (Ideological architecture) జీవితాన్ని సులభతరం చేయడానికి కాదు మరింత చిక్కుల్లో, సంక్లిష్టంలో మన జీవితాన్ని నెట్టెయడానికే...

ఫలితంగా, 'వినియోగం' అంతుచిక్కని వ్యసనంగా మారుతుంది, సంతృప్తి సాధించలేని సంతృప్తిని కోరుకుంటుంది. ప్రపంచంలోని ఏ స్కూళ్లలోను, విశ్వవిద్యాలయాలలోను సంతృప్తి కలిగియుండుట నేర్పించలేరేమో? ఎక్కడ చూసినా High Achievements, High Goals కొరకు ప్రయత్నిస్తూనే ఉన్నారు.

అందుకే అర్థశాస్త్ర పితామహుడు ఆడంస్మిత్ ప్రకారం చెప్పాలంటే “కోరికలే వస్తువులకు డిమాండును సృష్టిస్తాయి. అయితే దీనికి కొన్ని మినహాయింపులున్నాయి. అన్ని కోరికలు డిమాండ్‌ను సృష్టించలేవు. కోరికతో పాటు ఆ వ్యక్తికి వస్తువుపై ఆసక్తి, వస్తువు విలువను చెల్లించగలిగే శక్తి ఉన్నపుడే డిమాండ్ ఏర్పడుతుంది.” మానవునికి ఉన్న కోరికల పైన విశ్లేషిస్తూ కొందరు ఆర్థిక వేత్తలు మానవుని మేధస్సు “కోరికల పుట్ట”గా పేర్కొన్నారు. ఒక కోరిక తీరగానే మరో కోరిక ఏర్పడుతుందని, అసలు మానవునికి వచ్చే అన్ని కోరికలను తీర్చడం అసాధ్యమని వివరించారు. నేను నా కోరికలను సంతృప్తిపరచడానికి ప్రయత్నించడం కంటే వాటిని పరిమితం చేయడం ద్వారా నా ఆనందాన్ని వెతకడం నేర్చుకున్నానని చెప్పారు.



కానీ సంతృప్తితో నిండిన జీవితం జీవించడం బైబిల్‌లో చాలా స్పష్టంగా వివరించబడింది, దానిని విస్మరించడం కష్టం... నేను సింపుల్ లైఫ్ (సామాన్య జీవితం) గడపడానికి ఎంచుకున్న ప్రధాన కారణాలలో నా విశ్వాసం ఒకటి. అవును ఇది నిజమే. అందుకోనేమో పౌలు ఫిలిప్పి 4:19లో దేవుడు “తన ఐశ్వర్యం చొప్పున... ప్రతి అవసరం తీర్చును” అని చెప్పాడు కాని ప్రతి కోరికను తీర్చును అని చెప్పలేదు.


ప్రభువు యొక్క జీవితంలో తొంగి చూస్తే... ఆయన ఆత్మ అయినప్పటికీ మనకోసం మానవ రూపంలో జన్మించాడు, ఆయన అతీతుడు అయినప్పటికీ తగ్గించుకొని జీవించాడు. ఆయన ధనవంతుడు అయినప్పటికీ పేదవాడయ్యాడు. ఆయన భూమ్యాకాశములను సృజించాడు. అయినప్పటికి ఈ భూమి మీద నిరాశ్రయుడుగా జీవించాడు. ఆయన అన్నింటికి కేంద్రం అయినప్పటికీ ఒంటరిగా నలిగిపోయాడు

ఆయన ఇంటికి చేరాలని విశ్వాసపు పరుగు పందెంలో పరుగెత్తే ప్రతి విశ్వాసికి ఆయన జీవితం తెరిచిన పుస్తకంలాంటిది. ప్రభువు ఏదైనా ప్రమాణాన్ని ఎంచుకోవచ్చు కాని ఆయన సింపుల్‌గా జీవించడాన్ని ఎంచుకున్నాడు.

కాబట్టి సింపిల్ లైఫ్ అంటే మెటీరియలిజంకి, అసంతృప్తికి దూరంగా ఉండటమేనని గ్రహించి యేసు ప్రభువు వలె మన జీవితాన్ని కూడా ఇతరులకు తెరిచిన పుస్తకంలా ఉంచుదాం.

**బి.క్రాంతి కుమార్,** సింగిల్ గ్రాడ్యుయేట్, ప్రగతినగర్, హైదరాబాద్

# జూన్ '22 పజిల్
## ఎఫెసీయులకు (1 - 6 అధ్యాయాలు)




**అడ్డం**

1. దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి మనకు కలిగిన విమోచనం అనగా
4. ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనం కలుగు నిమిత్తం ఆత్మ మన స్వాస్థ్యమునకు ఏవిధంగా ఉన్నాడు?
5. ఇశ్రాయేలుతో సహ పౌరులు కాక ఎలా ఉన్నారు?
7. ఎక్కడ దేవుడు లేనివారుగా ఉన్నారు?
11. రక్షణ క్రియల వలన కలుగలేదు. కాబట్టి దేనికి వీలులేదు?
12. ఇది అంటే రక్షణ సువార్త (కుడి నుండి)
14. ఆ కాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులు కాక ------ క్రీస్తుకు దూరస్థులైయుంటిరని ఏమి చేయాలి?
15. మునుపు దూరస్థులైనను ఇప్పుడు ఎవరియందు సమీపస్థులైయున్నాము?
17. ప్రతి కట్టడమును ఆయనతో చక్కగా అమర్చబడి, ప్రభువు నందు ఏ విధమైన దేవాలయమగుటకు వృద్ధి పొందుచున్నది? (కుడి నుండి)
18. క్రీస్తు మీ హృదయములలో ------- ద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెనని పౌలు ప్రార్థన చేయుచున్నాడు. (కుడి నుండి)

**నిలువు**

1. పౌలు తనకు వచ్చిన శ్రమలను చూచి ఎఫెసీ సంఘస్థులను ఇది వద్దని వేడుకొనుచున్నాడు.
2. దేవుని సువార్తకు పౌలు ఏమి అయితిని అని చెప్పాడు?
3. మీరు కూడా ఆత్మమూలముగా ------- నివాసస్థలమైయుండుటకు కట్టబడుచున్నారు.
6. క్రీస్తు మర్మము దేని వలన పౌలుగారికి తెలియ పరచబడింది అని మునుపు సంక్షేపముగా వ్రాశాడు?
8. దైవోగ్రతకు పాత్రులమైనను దేవుడు ఈ విధంగా యుండడంతో క్రీస్తుతో కూడా బ్రతికాం?
9. ఏమి చేయుటకై మనం క్రీస్తు యేసు నందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాం? (క్రింద నుండి)
10. ఈ ధర్మశాస్త్రమును యేసు తన శరీరమందు కొట్టివేయుటచే మధ్య గోడను విడగొట్టి, ఉభయులను ఏకం చేశాడు? (క్రింద నుండి)
12. శోధింప శక్యం కానిది. (క్రింద నుండి)
13. దేని చేత రక్షింపబడియున్నాం?
16. మీరు సత్యవాక్యమును అనగా మీ రక్షణ ---- ను విని క్రీస్తునందు విశ్వాసముంచిరి.
17. యూదులతో ఏవిధంగా వారసులనుగా చేశాడు? (క్రింద నుండి)

వినోద నాగిరెడ్డి, ఫ్యాకల్టీ ఇన్ హిస్టరీ, తారా ప్రభుత్వ కళాశాల (ఎ), సంగారెడ్డి

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

"సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్పలాభసాధనమై యున్నది. మనమీలోకములోనికి ఏమియు తేలేదు, దీనిలోనుండి ఏమియు తీసికొని పోలేము.కాగా అన్నవస్త్రములు గలవారమై యుండి వాటితో తృప్తిపొంది యుందము (1 తిమోతి 6:6-8). తృప్తి అనే పదం రెండు సార్లు వ్రాయబడింది. దైవభక్తి, తృప్తి చక్కని జోడి, లాభదాయకమైనది. తృప్తి అనగా బయట పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ అంతరంగంలో సమృద్ధిని కలిగియుండుట, లేక అంతరంగంలో కొరతలేకుండుట. తృప్తిగా ఉండటానికి మనం నేర్చుకోవాలి. "నేనేస్థితిలో ఉన్నను ఆస్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొని యున్నాను" (ఫిలిప్పీ 4:11). నిజమైన తృప్తిని విశ్వాసులు మాత్రమే అనుభవించగలరు. నిజమైన తృప్తి హృదయంలోని దైవభక్తితో వస్తుంది కానీ బ్యాంకులోని సంపదతో రాదు. ఇవ్వడం, ఆశీర్వాదంగా ఉండడమనేది తృప్తికి ప్రతిఫలం. సాధారణ జీవనశైలిని అలవరచుకొన్న క్వేకర్ అనే వక్తి తన స్నేహితునితో ఇలా అన్నాడు, "నీకు ఏదైనా వస్తువు అవసరమైతే నాకు చెప్పు, ఆ వస్తువు లేకుండా ఎలా జీవించాలో నేను చెప్తాను". తృప్తి కల్గిన వారి జీవితంలో ఉరుకులు, పరుగులు, ఆత్రం, ఆవేదన ఉండవు కానీ నెమ్మది, పొందిక, సమాధానం, రమ్యత, సరళత ఉంటాయి. దేవుడు మనం తృప్తిగా ఉండటానికి సహాయం చేయును గాక. దేవుడు మనలను మెండుగా దీవించును గాక.

**ప్రశ్న:** మా ఇజియఫ్ అకౌంట్‌లో బ్యాలెన్స్ **'జీరో'** చేయాలని అనుకొంటున్నాం, ఎక్కడ అవసరత ఉంది?

**జవాబు:** మీ ఇజియఫ్ అకౌంట్ బ్యాలెన్స్‌ను **'జీరో'** చేసి, స్టడీ సెంటర్ పనుల నిమిత్తం లేక ఏప్రిల్ మాసంలో ఉన్న కొరత నిమిత్తం పంపగలరు.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిగిన దానిని బట్టి
2. సియంటిసి చక్కగా జరిగినందుకు

**ప్రార్థించండి**

1. స్టడీ సెంటర్ ఇంటర్నల్ రోడ్స్ మరియు మిగిలిన పనులు పూర్తవడం కొరకు
2. స్టడీ సెంటర్‌లో అత్యవసర సెప్టిక్ ట్యాంక్ పనుల నిమిత్తం కావలసిన రూ. 2.3 లక్షల కొరకు
3. స్టడీ సెంటర్‌కు అవసరమైన 'మల్టీ పంక్షన్' ప్రింటర్ నిమిత్తం కావలసిన రూ. 2 లక్షల కొరకు
4. జూన్ మాసంలో స్టాఫ్ హెల్త్ ఇన్సూరెన్స్ (ఫేజ్-1)కు చెల్లించాల్సిన రూ. 65,000 (సుమారుగా) కొరకు
5. ఏప్రిల్ మాసంలో ఉన్న కొరత రూ. 74,000 తీర్చబడులాగున

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు



సురేష్ అర్జా

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 8.7 Lacs. | | | |
|---|---|---|---|
| May-22 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 5,44,911.00 | Field Staff Salaries | 4,89,193.50 |
| Staff Support | 1,51,300.00 | Office Staff Salaries | 1,34,869.50 |
| Deficit | 74,800.84 | Staff Salary Arrears | 31,744.04 |
| | | Missionary Upholders Trust (Payable) | 3,100.00 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Gratuity Fund | 16,600.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | Subsidy to CMTC | 20,000.00 |
| | | Repairs & Maintenance | 13,771.00 |
| | | Previous Deficit | 7,733.80 |
| Total | 7,71,011.84 | Total | 7,71,011.84 |
| OTHER FUNDS | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| UESI (Support from EGF's) | 1,88,130.00 | UESI | 1,88,130.00 |

# OTHERS

1 Lord, let me live from day to day,
In such a self-forgetful way,
That even when I kneel to pray,
My pray'r shall be for **OTHERS.**

**Refrain:**
Yes, others, Lord, yes, others,
Let this my motto be;
Help me to live for others,
Help me to live for others,
That I may live like Thee,
That I may live like Thee.

2 Help me in all the work I do
To ever be sincere and true,
And know that all I'd do for you
Must needs be done for **OTHERS.** [Refrain]

3 Let "Self" be crucified and slain
And buried deep, nor rise again
And may all efforts be in vain,
Unless they be for **OTHERS.** [Refrain]

4 So when my work on earth is done,
And my new work in heav'n's begun,
May I forget the crown I've won,
While thinking still of **OTHERS.** [Refrain]

- Charles D. Meigs

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.
(For Private Circulation Only)